18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

శనివారం | 24 ఆగస్టు 2024 | పేజీలు 11

# జమ్మికుంటపై విచారణకు కమిషనర్ ఆదేశాలు



File No.REV02-25021/106/2024-LP I SEC-CCLA

I/1003793/2024

Office of the Chief Commissioner of
Land Administration, A.P., APIIC Towers, Mangalagiri.

CCLA's Ref No. REV02-25021/106/2024-LP I SEC, Dt: 08/08/2024

Sub :- Water Bodies - Chittoor District - Chowdepalli Mandal - Settipeta Village - Representation of Sri. Vuttaradi Hari Prasad regarding encroachment of water body classified as Kunta measuring an extent of Ac.25.15 cts in Sy.No.172 of Settipeta Village and illegal allotment of assignment land - Request to examine the contents of the petition and take necessary action as per law - Regarding. (Computer No: 2513235)

Ref: - Representation of Sri Vuttaradi Hari Prasad, Charala Village, Chowdepalle Mandal, Chittoor District, Dt: 31.07.2024.

--:oOo:--

The attention of the District Collector, Chittoor is invited to the reference cited (copy enclosed) and it is requested to examine the contents of the petition and take necessary action as per law and also intimate the action taken to the applicant.

Venkata Ratna Sai Baba Maddipati
Assistant Secretary

To
The District Collector, Chittoor. **(w.e.)**

Copy to Sri. Vuttaradi Hari Prasad, D.No.2-27A, Charala Post & Village, Chowdepalli Mandal, Chittoor District - 517257.

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

మండలంలోని శెట్టిపేట గ్రామపంచాయతీ,శెట్టిపేట రెవిన్యూ సర్వే నెంబర్ 172 నందు విస్తీర్ణం 25.15 ఎకరాలు జమ్మికుంట చెరువును చౌడేపల్లి మాజీ ఎంపీపీ శ్రీరాం రెడ్డి ప్రకాష్ ఆక్రమించారని గతంలో పత్రికల్లో ఎన్నో కథనాలు వచ్చాయి. అయితే ఈ విషయంపై స్థానిక తహసీల్దార్‌కు సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు ఉత్తరాది హరి ప్రసాద్ పిర్యాదు చేయగా విచారణ చేసి చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం మంగలగిరి చీఫ్ కమిషన్ ఫర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ వారి నుండి ఆదేశాలు అందాయని ఆయన తెలిపారు. కావున సంబందిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్‌అండ్‌బి అధికారులు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా రాకేట్ కేంద్రంలో బాగంగ ఉన్న సూళ్లూరు పేట మున్సిపాలిటి సూళ్లూరుపేట అంటే రెండు రాష్ట్రాల ప్రజలకు గుర్తుకు వచ్చేది బెంగాళమ్మ పరమేశ్వరీ ఆలయం, రెండవది శ్రీహరికోట రాకేట్ కేంద్రం చుట్టూ పరిశ్రమలు. అయితే అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్లుగా ఊరు గొప్పు పేరుదిబ్బ అన్న చందంగ సూళ్లూరు పేట పట్టణ ప్రాంతంలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్లు పెద్ద పెద్ద గుంటలు పడి సంకర రాళ్లు తేలినా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. ద్విచక్ర వాహన దారులు, ఆటోలు ఆదమరిస్తే అంతే సంగతులు. ఇప్పటికే చాలా మంది పడి గాయాలు పాలైనప్పటికి పట్టణ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా కనీసం స్పందించి తట్టడు మట్టి కూడా ఆ గుంటలో పోయకుండ చోద్యం చూస్తున్న ఆర్ అండ్‌బి అధికారు ప్రజాప్రతినిధులు గుంటలకు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశంచినా మోక్షం కలుగ లేదు. సూళ్లూరు పేటకు చుట్టూ ఉన్న పలు కంపెనీల్లో పనిచేసే కార్మికులు నిత్యం ఈ రోడ్డు మార్గాన ప్రయాణం చేసె వాహన దారులు సైతం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ అండ్ బి అధికారులపై మండి పడుతున్నారు. ఇకనైనా అధికారులు చొరవతీసుకుని పాడైపోయిన రోడ్లుకు మరమ్మత్తులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కోరుతున్నారు.




# ఎన్‌హెచ్-42 బైరెడ్డిపల్లి-వీ.కోట బైపాస్‌రోడ్ పరిశీలన



**పలమనేరు, మేజర్ న్యూస్:**

నియోజకవర్గ పరిధిలోని బైరెడ్డిపల్లి, వీ.కోట మండలాలలో బైపాస్ రోడ్డు పనుల అలైన్ మెంట్ మార్పు చేయాలని రైతులు ప్రజలు కలెక్టర్ సుమిత్ కుమార్‌కు విన్నవించారు. దీంతో పలమనేరు శాసన సభ్యులు అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బైపాస్ రోడ్డుకు గతంలో గుర్తించిన భూములను ప్రస్తుతం రైతులు ప్రజలు కోరుకుంటున్న ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. అందులో భాగంగా బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని బాట గంగమ్మ ఆలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు అదేవిధంగా వీకోట మండలం లోని నెర్నిపల్లె నందు ఆయన ప్రజలతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. బైపాస్ రోడ్డు అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు అనుగుణంగా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, ఎన్‌హెచ్ ఈఈ అబ్దుల్ సలాం, తాసిల్దార్ మాధవరాజు, అధికారులతో పాటు బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, వీ.కోట మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, సీనియర్ నాయకులు రామచంద్ర నాయుడు, సుబ్బులతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో రూ.91.30 కోట్లతో 1407 పనులకు గ్రామసభల్లో ఆమోదం




జిల్లా వ్యాప్తంగా 700 గ్రామ సభల నిర్వహణ

గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా గ్రామ సభల నిర్వహణ

జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల సమగ్రాభివృద్ధి, స్వయం సమృద్దే ధ్యేయంగా రాష్ట్ర గ్రామ సభల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గ్రామంలో చేపట్టాల్సిన పనుల గుర్తింపు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 23, 2024న 13,326 గ్రామపంచాయతీల్లో గ్రామ సభలను నిర్వహించాలని నిర్ణయించడంలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లాలో 700 గ్రామ సభలు జరిగాయి. జిల్లాలో రూ.91.30కోట్లతో 1407 పనులకు గ్రామ సభల్లో ఆమోదం తెలపడం జరిగిందని దీనితో పాటు ఉపాదిహామీ పథకం కింద గుర్తించిన పనులకు ఆమోదం తెలపడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఈ గ్రామ సభలలో ఉపాధి హామీ కూలీల హక్కులు, రాజీలేని అంశాలు, ఉపాధి హామీలో చేపట్టే పనులు, సామాజిక తనిఖీ ప్రాముఖ్యత తదితర విషయాల పట్ల గ్రామీణులకు అవగాహన కల్పించి, తద్వారా నాణ్యమైన పనుల ప్రణాళికలను రూపొందించడం జరిగింది. ఈ గ్రామ సభలలో భాగంగా మరుగుదొడ్లు, విద్యుత్, కుళాయి, వంటగ్యాస్ కనెక్షన్లు, మురుగునీరు-ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, సిమెంటు రహదారులు, గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, మండల కేంద్రాలకు లింక్ రోడ్లు, ఇంకుడు గుంతలు, పంట కుంటల నిర్మాణం. ఉద్యానవన, పట్టు పరిశ్రమ అభివృద్ధికి సదుపాయాలు, పశువుల పెంపకం, షెడ్లనిర్మాణానికి సహకారం. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించాలంటే పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామ పంచా యతీలు అత్యంత కీలకం. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ ప్రణాళికలు తయారుచేసి వాటిని అమలు పరిచినప్పుడే గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతాయి. స్వర్ణ గ్రామ పంచాయతీ అమలులో భాగంగా గృహ అవసరాల కల్పనలో భాగంగా విద్యుత్ కనెక్షన్, కుళాయి ఏర్పాటు, మరుగుదొడ్డి సదుపాయం, ఎల్‌పిజి గ్యాస్ సదుపాయాలను గ్రామ పంచాయతీలోని అన్ని కుటుంబాలకు అందించాలి. సాధారణ సదుపాయాల మెరుగుదలలో

మిగతా 2లో

## పాలెం కొండకు సహకరిస్తా ఎమ్మెల్యే గురజాల

**గుడిపాల, మేజర్‌న్యూస్:** పాలెం కొండకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఏఎల్.పురం గ్రామంలో పాలెం కొండ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయం అందించాలని కమిటీ సభ్యులు కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దశలవారీగా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గుర్రప్ప నాయుడు, కార్యదర్శి తారక రామ్, మండల టిడిపి అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యులు బాలాజీ నాయుడు ఏలపురం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి ఈరోజు ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం రాష్ట్రానికి, దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య ఎమ్.దొరస్వామి రిజిస్ట్రార్ ఆచార్య వి.కిరణ్ కుమార్, అకడమిక్ డీన్ ఆచార్య శ్యామల, ఆచార్య కనకరత్నం, ఆచార్య అరవింద్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పురపాలక సంఘ పరిధిలోని ఎద్దులసంత- యు పిహెచ్‌సి నందు శుక్రవారం జరిగిన ఉచిత విద్య శిబిరం నందు సిఎంసీ వేలూరు హాస్పిటల్ నుండి వచ్చిన 23 మంది డాక్టర్లు, సిబ్బందిచే పలమనేరు పురపాలక సంఘం లోని 93మంది పారిశుధ్య కార్మి కులకు, పుంగనూరు పురపాలక సంఘంలోని 95మంది పారిశుధ్య కార్మికులు మొత్తం 188 మంది పారిశుధ్య కార్మికులకు కంటి పరీక్షలు, గైనిక్, ఫిజియోథెరఫి,జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు పంపిణీ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి, వైద్యులునిరంజన్, ఆశ, పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి జయశంకర్, ఏఈ రూపేష్, మేనేజర్ మొహిద్దిన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## నేడు వ్యాసరచన పోటీలు

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** ఈనెల 29న తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థిని విద్యార్థులకు తెలుగు భాష విశిష్టతను తెలియపరుస్తూ రేపు 24న పద్యపఠన పోటీలు ఈనెల 27న వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షుడు దొడ్డ ఉమామహేశ్వర్ తెలిపారు.పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 29న తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.వాగ్దేవి చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో తెలుగు భాషోపాధ్యాయులు విశ్వనాథం, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## ఎంపీడీఓగా బాధ్యత చేపట్టిన ఏపీఆర్.కుమార్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండల ఎంపీడీఓగా ఏపీఆర్.కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఆయన వెదురుకుప్పం మండలంలో ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. బదిలీపై ప్రస్తుతం శాంతిపురం మండల అభివృద్ధి అధికారిగా పూర్తిస్థాయి బాధ్యతలను చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నియోజకవర్గంలో ఎంపీడీఓ గా బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ పంచా యతీల అభివృద్ధి కొరకై బాధ్యతలను నిర్వహిస్తానని తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీలలో నిర్వహించిన గ్రామ సభలను పర్యవేక్షించారు. ప్రజల నుండి పలు వినతులను స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటానని, మండల అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు.



## జిల్లాలో రూ.91.30 కోట్లతో 1407పనులకు గ్రామసభల్లో ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా నీటి సరఫరా పథకం, డ్రైనేజ్ సదుపాయం, ద్రవ వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి సేవలను అందించాలి. మెరుగైన అనుసంధాన రోడ్లలో భాగంగా ప్రతి గ్రామం నుంచి మార్కెట్, పట్టణాలకు వెళ్లేందుకు గ్రామ పంచాయతీ, పంచాయతీ రాజ్ లింక్ రోడ్లు నిర్మాణం, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సుస్థిర గ్రామీణ జీవన పరిస్థితులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు, నీటి సంరక్షణ పనులు, పండ్ల తోటలు, మల్బరీ తోటలను అభివృద్ధి, అలాగే పశువుల షెడ్లు నిర్మాణం తదితర అంశాలపై గ్రామ సభలలో చర్చించడం జరిగింది.

జిల్లాలో శుక్రవారం జరిగిన గ్రామ సభలలో భాగంగా కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండల పరిధిలో పిటి వాడలో, కుప్పం రూరల్ సైపాళ్యం, వెండుగంపల్లి గ్రామ సభలలో ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. చిత్తూరు నియోజక వర్గానికి సంబంధించి తుమ్మిదపాళెం (చిత్తూరు రూరల్), గుడిపాల మండలం ఏఎల్.పురం, బసవపల్లి గ్రామ సభలలో చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ పాల్గొన్నారు. జీడీనెల్లూరు నియోజకవర్గానికి సంబంధించి ఎస్ఆర్.పురం ముడికుప్పం, కార్వేటి నగరం గ్రామ సభలలో జీడీ.నెల్లూరు శాసనసభ్యులు డా.థామస్ పాల్గొన్నారు. పూతలపట్టు నియోజక వర్గానికి సంబంధించి తవణం పల్లి మండలం



కానిపాకపట్నం, బంగారుపాళ్యం మండలం నలగాంపల్లి గ్రామ సభ లలో పూతలపట్టు శాసన సభ్యులు కె.మురళి మోహన్ పాల్గొన్నారు. పలమనేరు నియోజకవర్గానికి సంబంధించి వి.కోట మండలం, బొడిగుట్లపల్లి పంచాయితీ గ్రామసభలలో పలమనేరు శాసన సభ్యులు ఎన్.అమరనాథ్ రెడ్డి పాల్గొన్నారు. నగరి నియోజకవర్గానికి సంబంధిం చి తిరుపతి జిల్లా వడమాలపేట గ్రామ పంచాయతీ, పుత్తూరు రూరల్ మండలం, గోపాలకృష్ణా పురం గ్రామ సభలలో నగరి శాసన సభ్యులు గాలి భానుప్రకాశ్ పాల్గొన్నారు. డ్వామా పీడీ ఎన్.రాజశేఖర్ పెద్దకాల్వ పంచాయతీ, గంగాధర నెల్లూరు మండలం నందు, ముత్తుకూరు పంచాయతీ,చిత్తూరు మండలంలో బండపల్లెపంచాయతీ, పూతలపట్టు మండలం నందు పాల్గొని ఉపాధిహామీ పథకంలో జరుగుతున్నటు వంటి పనులను గురించి వివరించడం జరిగింది. జిల్లాలో జరిగిన గ్రామ సభలకు ఎంపీడీఓలు, పంచయాతీ సెక్రెటరీ, సర్పంచ్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## నియోజకవర్గంలో సమస్యలు ప్రభుత్వానికి నివేదిక

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. స్వర్ణ గ్రామ పంచాయతీ పేరుతో ప్రతి గ్రామంలో గ్రామసభలు ప్రత్యేక కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తికి నియోజకవర్గం తొట్టం బేడు. ఏర్పేడు మండలం. శ్రీకాళహస్తి మండలాలలో గ్రామ పంచాయతీలు గ్రామసభలు కార్యక్రమాలు నిర్వహింపబడింది, గ్రామపంచాయతీలలో ప్రధాన సమస్యలను గుర్తించిప్రభుత్వానికి నివేదిక అందిస్తారు. ప్రతి సమస్యని పరిష్కరించి పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తారు. ప్రధానంగా మహాత్మా గాంధీజాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు,





గ్రామంలోని సమస్యలు గ్రామస్తులు తెలియజేయడంతో గ్రామంలోని సమస్యలు వెనువెంటనే పరిష్కారం చేసే విధంగా ఎంపీడీవో లకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలను అభివృద్ధి పరిచే విధంగా చేపట్టిన గ్రామ సభలు నిర్వహింపబడిందని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పంచాయతీలో గ్రామ సమస్యలు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకుని, గ్రామంలోని సమస్యలను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై పలు అంశాలు చర్చించి గ్రామంలోని సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అధికారులు తెలిపారు.

## పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ ధ్యేయం

తెలుగుదేశం నేత గాలి మురళి నాయుడు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ బాధ్యత వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా తొట్టంబేడు మండలం కొణతనేరి గ్రామంలో సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు అధ్యక్షతన గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేయడమే కుటమి ప్రభుత్వం ధ్యేయమని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ సంబంధింత అధికారులకు సమస్యలను పరిష్కరించేలా సూచించడమే గ్రామసభల ముఖ్యోద్దేశం అని తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు తెలి పారు. గాలి మురళి నాయుడు మాట్లాడుతూ చెక్ పవర్ వున్న ఏకైక రాజకీయ నాయకుడు సర్పంచ్ అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం సర్పంచ్‌లను కేవలం ఉత్సవ విగ్రహాలుగా చూసిందన్నారు. సంపద సృష్టించి అభివృద్ధి చేయటం నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించడం ఒక చరిత్ర అని అన్నారు. గ్రామ సభలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులకు ఆమోదంతో 9 కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన స్వయం సమృద్ధితో పంచాయతీలు కళకళలాడుతు



గ్రామాలకు ఆదాయం, అభివృద్ధి పెంచేలా ప్రణాళికలతో పంచా యతీల పునరుజ్జీవానికి కుటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తొట్టంబేడు మండలాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సహాయ సహకారంతో అభివృద్ధిలో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలబెట్టడం జరుగుతుందని, గ్రామాలలోని డ్రైయినేజీ కాలువలు, చెరువుల అభివృద్ధి, వరవకాలువల అభివృద్ధి, వ్యవసాయానికి సంబంధించిన పనులను ఉపాధిహామీ పథకం ద్వారా అమలు చెయ్యడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాజాపా యువమోర్చా రాష్ట్ర కార్య దర్శి యస్వి రమణ, భాజాపా మండల అధ్యక్షుడు కృష్ణయ్య, ఎంపిటిసి కాంతమ్మ, జనసేన నాయకులు కొట్టెసాయి, మాదవ మహేష్, రాజా, మాజీ సర్పంచ్ హరినాయుడు, సంబంధితశాఖల అధికారులు తెలుగు దేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా చిల్లీస్ అధినేత అంజి పుట్టినరోజు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** చిల్లీస్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత, తిరుపతి హోటల్స్ అసోషియేషన్ అధ్యక్షులు, ఏపీ హోటల్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అంజి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎయిర్ బైపాస్ రోడ్డు లోని చిల్లీస్ హోటల్ ఆవరణలో తన స్నేహితులు, శ్రేయోభిలాషులు, కార్మికులు తన పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన సుమారు 200 మంది ఆటోడ్రైవర్లు అంజిని ఘనంగా సన్మానించి భారీ కేక్ కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 300 మందికి పైగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం ఎస్‌టివి నగర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ నందు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు, బెడ్షీట్లు మొదలైనవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి భాస్కర్, శశిధర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, జస్వంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## గంగ పెట్టి ఊరేగింపు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్‌పంచాయతీ బోడిబాపనగుంట సమీపంలో వెలసిన కానగలమ్మ ఆలయంలో తిరునాళ్ళు పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ఆలయం వద్ద అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం తూర్పు వీధి భజన మందిరం నుంచి గంగ పెట్టును ఊరేగించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. శని, ఆదివారం రెండు రోజులు అమ్మవారు ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు వీధి, పడమటి వీధి యాదవ కులస్తులు పాల్గొన్నారు.



## తొండమనాడు అభివృద్ధికి కృషి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆదేశాలు మేరకు తొండంమనాడు గ్రామంలో సర్పంచ్ బర్రి హేమభూషన్ రెడ్డి, టీడీపీ నాయకులు. దామోదర్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్ జనార్ధన్ పంచాయతీ కార్యదర్శి. శివ కుమార్, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని గ్రామస్తులు, రైతులు గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని అధికారులు ప్రజలను కోరారు. గ్రామ సభల్లో తప్పక గ్రామంలోని ప్రజలు పాల్గొని వారి సమస్యలను, అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించాలని తెలిపారు.



## గోవిందరావు పల్లి పంచాయతీ అభివృద్ధికి కృషి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాపిరెడ్డి సూచన మేరకు శ్రీకాళహస్తి మండలం గోవిందరావుపల్లి పంచాయతీ గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది యమునా సెక్రెటరీ, చైతన్య విఆర్ఓ, ప్రకాష్ వెల్ఫేర్ అసిస్టెంట్, బూత్ కన్వీనర్ మురళి, టిడిపి నాయకులు. రమణయ్య, సుబ్బయ్య, శ్రీను, శంకరయ్య, రమణయ్య. గ్రామస్తులు, కార్యకర్తలు. పాల్గొని పంచాయతీ సమస్యలు గురించి చర్చించి గ్రామసభను విజయవంతం చేశారు.




## లీగల్ కన్సల్టెంట్‌గా బి.ఆర్.అమర్నాథ్

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయం లీగల్ కన్సల్టెంట్‌గా లాయర్ బి.ఆర్.అమర్నాథ్ శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు అప్పగించిన వి.సి ప్రొఫెసర్ దొరస్వామికి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కిరణ్ కుమార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా విశ్వవిద్యాలయం సమస్యలపై వెంటనే పరిష్కారాలు దొరికే విధంగా కృషి చేస్తానని లాయర్ బిఆర్ అమర్నాథ్ తెలిపారు.



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన ఆరో యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్ ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య దొరస్వామి, కులసచీవులు ఆచార్య కిరణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు అలాగే వైస్ ఛాన్సలర్, రిజిస్టర్ కూడా ఒక్కొక్కరు ఒక చెట్టు చొప్పున నాటడం జరిగింది. అంతేకాక ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య యశోద ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ హరికృష్ణ డాక్టర్ కిషోర్, డాక్టర్ శ్రీనివాస్ కలిసి ఒక చెట్టును నాటడం జరిగింది ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం బాయ్స్ హాస్టల్‌లో చెట్లునాటే కార్యక్రమంలో సుమారు 50 చెట్లు పైగా నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ కోర్సులకు సంబంధించిన విద్యార్థులు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు, నాయకులు పనిచేయాలి

### ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు నాయకులు ప్రజల మధ్యలో ఉండి సమస్య పరిష్కరించాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు గ్రామసభ ఏర్పాటు చేశారని దీనిని ప్రతి ఒక్కరు గుర్తించాలని నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తెలిపారు. శుక్రవారం పుత్తూరు మండల పరిధిలోని గోపాలకృష్ణ పురం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా పనులిచ్చి ఆర్థికంగా అదుకుంటామని తెలిపారు. ఇకపై తమ పనులు కోసం కార్యాలయాల చుట్టు, అధికారుల కోసం ప్రజలు తిరగాల్సిన పనిలేదని, మీ సమస్యల పరిష్కరించేందుకు అధికారులే గ్రామసభలో వస్తారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అధికారులు, నాయకులు ప్రజల మధ్యలో ఉండాలని ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరించాలనే కృతనిశ్చయంతో గ్రామసభను ఏర్పాటు చేశారన్నారు. గ్రామస్థులకు ఏదైన సమస్య ఉన్నట్లయితే వెంటనే తనకు చెప్పాలని, దానికి పరిష్కార మార్గాలు చూపుతామన్నారు. గ్రామంలో ఉన్న మహిళలు కూడా పనిచేయడానికి ఉపాధి హామీపథకం ద్వారా కొత్తపనులు సైతం అన్వేసిస్తామన్నారు. గ్రామంలో రోడ్డు, డ్రైనేజి కాలువులు, తాగునీరు, స్మశాన వాటికలు సమస్యలు ఉంటే చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## గ్రామాలాభివృద్ధికి ప్రజల ముందుకు టీడీపీ

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్




**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మొదటగా గ్రామం నుండి అభివృద్ధిని మొదలు పెట్టాలని ఉద్దేశంతో తెలుగు దేశం పార్టీ గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడానికి గ్రామసభలను ఏర్పాటు చేస్తుండడం ఆనాటి కాలం నుండి చూస్తున్నామని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో గ్రామ సభలను మొదలుపెట్టాలని తమ నాయకుడి ఆశయాల మేరకు గుడిపల్లి మండలంలో గ్రామసభలను శుక్రవారం ఏర్పాటు చేశామన్నారు. మాజీ ఎంపీపీ జి.ఎమ్.రాజు, సర్పంచ్ యల్లప్ప రిటా మాట్లాడుతూ గ్రామసభల్లో భాగంగా శెట్టిపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సభను ఏర్పాటు చేసి చుట్టుపక్కల గ్రామాల్లోని సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించుకోవడానికి ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలో ప్రజల మధ్యలోనే చర్చించి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించే విధంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతి, సుందర్, లక్ష్మణ్ గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18 పంచాయతీలలో గ్రామసభలు

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని 18 పంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలలో భాగంగా అన్ని పంచాయతీలలో ఆయా సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు నెంబర్లు సమక్షంలో గ్రామసభలను శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మక చేపట్టిన గ్రామసభలలో ఆయా పంచాయతీలలో ప్రజలకు ఇంటింటికి కావలసిన కనీస వసతులైన మంచి నీరు, గ్యాస్ కనెక్షన్, కరెంటు, మరుగుదొడ్ల నిర్మాణం, డ్రైనేజీ, వీధి దీపాలు, సిమెంటు రోడ్లు, గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు వంటి అంశాలను గ్రామ సభల ద్వారా తీర్మానించుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అందులో భాగంగా ఒక్కో పంచాయతీకి ప్రభుత్వ అధికారాలు నియమించి గ్రామంలో ప్రజల సమస్యలకు పరిష్కార దిశగా గ్రామసభలను నిర్వహించారు. ప్రజలకు ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా ఉన్నత అధికారులకు నివేదిక ఇచ్చి గ్రామంలో ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో నిర్మూలించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది. అందులో భాగంగా తడ మండలంలోని అన్ని పంచాయతీలలో గ్రామస్తులు గ్రామంలో ఉన్న సమస్యలను అధికారులకు తెలిపారు. అధికారులు వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తడ మండలంలోని 18 పంచాయతీలలో గ్రామ రెవెన్యూ అధికారులు, సెక్రటరీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## వరలక్ష్మీ వ్రత సంకల్పమే సమాజ హితం

### ఎస్ఐ నాగేంద్ర బాబు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం సూచనల మేరకు రాస్ మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో రామచంద్రాపురం మండలంలోని రామాపురంలోని విరూపాక్షమ్మ ఆలయము నందు వరలక్ష్మీ వ్రత పూజ మహోత్సవం 300 మంది మహిళలతో సామూహికంగా లక్ష్మీదేవిని విశేష అలంకరణతో, అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక శోభను సంతరించుకునే విధంగా, వేద పండితుల సాక్షిగా పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎస్సై నాగేంద్ర బాబు మాట్లాడుతూ శ్రావణమాసంలో శుక్రవారం రోజున లక్ష్మీదేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించడం వలన ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుమంగళిగా మహిళలకు ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. దీర్ఘ సుమంగళీగా మహిళలు ఉండే విధంగా వ్రతాలు చేయడం మంచి ఫలితాలు ఇస్తాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న చట్టాలపై అవగాహన పెంచుకోవడంతోపాటు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి తమ వంతు పాత్ర క్రియాశీలకంగా పోషించి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని తెలిపారు. మండల పరిధిలో యువత మహిళల పట్ల, విద్యార్థుల పట్ల, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, అసభ్యంగా మాట్లాడడం చేస్తున్నవారి వివరాలు మాదృష్టికి తీసుకొస్తే చర్యలు చేయగలమని తెలిపారు. రాస్ మహిళా పొదుపు సంఘాల సంచాలకులు, నాగరాజు మాట్లాడుతూ లింగ వివక్షత లేకుండా పిల్లలని బాగా చదివించాలని, వారికి బంగారు భవిష్యత్తు అందించే విధంగా తల్లిదండ్రులు ముఖ్యభూమిక పోషించాలని తెలియజేశారు. వ్యక్తిగతంగా కన్నా అందరం కలిసి సామూహికంగా ఇటువంటి పూజా కార్యక్రమాలు చేయడం వల్ల వారిలో మానసికస్థైర్యం, ఓర్పు, నేర్పు, సహనం, తీర్పు, వారి జీవితాలకు ఉపయోగపడతాయని తెలిపారు. సభ్యులు చేపట్టే వ్యాపార కార్యక్రమాలకు రుణాల అందిస్తామని తెలియజేశారు. అనంతరం నిరుపేదలకు చేతి కర్రలు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది నాగేశ్వర్, వాణి, భార్గవి, రామాంజులు, పుష్ప, ఝాన్సీ, పార్వతి, క్లస్టర్ లీడర్లు అనురాధ, అమరావతమ్మ పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల కోసమే గ్రామసభలు

**- జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారం కొరకు గ్రామసభల ద్వారానే పరిష్కారం చూపవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పాకాల మండలంలోని కె.వడ్డేపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన గ్రామసభకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి కావలసిన కనీస వసతులైన మంచినీటి సదుపాయం, గ్యాస్ కనెక్షన్, కరెంటు, మరుగుదొడ్ల నిర్మాణం, డ్రైనేజీ, వీధి దీపాలు, సిమెంటు రోడ్లు, గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు వంటి అంశాలను గ్రామ సభల ద్వారా తీర్మానించుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యలకు పరిష్కారం గ్రామ సభల ద్వారా చూపే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ గ్రామసభల ద్వారా ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రామసభలు నేడు నిర్వహించడం జరిగిందని తెలిపారు. చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాలు జిల్లాలో పూర్తిస్థాయిలో ఉండేలా చూడాలని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీలోని ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా మరిన్ని పని దినాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కార దిశగా ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు అత్యవసర వైద్య సదుపాయాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా పాకాల మండలంలోని 50 పడకల ఆసుపత్రి నిర్మాణం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గత గ్రామ సభలకు అతీతంగా ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి నెల 23 వ తేదీన గ్రామ సభలు జరగాలని , ఆ గ్రామ సభలకు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు పాల్గొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రజలను ఉద్దేశించి ప్రజల తీర్మాను సారంగా గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రజలకు కావలసిన కనీస అవసరాలను తీర్చేలా గ్రామ సభలో నిర్వహించాలని ఇది ప్రజల ప్రభుత్వం అని తెలిపారు. ఈ పంచాయతీలోని బడుగు,బలహీన వర్గాలను పని దినాలను కల్పించడం వలన ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా చూడవచ్చు అని తెలిపారు. పాకాల మండలలో అత్యవసర వైద్య సేవల నిమిత్తం 50 పడకల ఆసుపత్రిని నిర్మాణం కోసం కలెక్టర్ గారిని కోరారు. పంచాయతీలోని ప్రజల సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమల శాఖ అధికారిని గీతా రాణి, జిల్లా పంచాయతీ అధికారిని సుశీలదేవి, డ్వామా పిడి శంకర్ ప్రసాద్, జడ్పిటిసి పద్మజ, సర్పంచ్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# రేణిగుంట విమానాశ్రయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం

**తిరుపతి బ్యూరో, రేణిగుంట, మేజర్‌న్యూస్ :** నేటి శుక్రవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, పంచాయితీ రాజ్, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్‌కు ఘనస్వాగతం లభించింది. ఉప ముఖ్యమంత్రికి జెసి శుభం బన్సల్, ఎస్పీ సుబ్బరాయుడు తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆర్డీఓ రవి శంకర్ రెడ్డి, ఎస్‌డిసి ప్రోటోకాల్ చంద్రశేఖర్, సిసి ఎఫ్ చంద్ర శేఖర్ రావు, డిఎఫ్ఓ సతీష్ రెడ్డి తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన 9.15 గం.లకు అన్నమయ్య జిల్లాలోని పలు గ్రామ సభలలో పాల్గొనటానికి బయల్దేరి వెళ్లారు.





# గ్రామాలను సమగ్రాభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ థామస్**

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మండలం కొల్లాగుంట పంచాయతీలో జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ గ్రామ సభ గ్రామ సర్పంచి దివ్య అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే థామస్ పాల్గొని మాట్లాడుతూ



గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిధులు విధులు లేకుండా నిర్వీర్యం చేసిందని గ్రామాలలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడిందని ప్రస్తుత ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి అభివృద్ధిని సంక్షేమాన్ని పెంపొందించి తద్వారా ప్రజలకు మంచి చేయాలని ఈరోజు గ్రామాలలోని ప్రజల వద్దకు అధికారులను పంపి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలకు ఎలాంటి అవకాశాలు ఉన్నాయి వాటి ద్వారా ఎటువంటి లబ్ధి చెందవచ్చు ప్రజలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం పై అవగాహన కోసం, గ్రామాలలో కావలసిన మౌలిక వసతులు రోడ్లు, మురికి నీటి కాలువలు, వీధిదీపాలు సమస్యల పరిష్కారానికి ఈ గ్రామ సభలు దోహదపడతాయన్నారు. మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ప్రజలకు ఎంతో మంచి చేకూరుతుందని అధికారులు చెప్పిన విషయాలు సావధానంగా విని మన ప్రాంతంలో అవసరమైన వాటికి ప్రతిపాదనలు ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి త్రిశూల్, ఇంచార్జ్ ఎంపిడిఓ లక్ష్మీపతి, తహశీల్దార్ గుణవతి, పంచాయతీ కార్యదర్శిలు, సర్పంచులు, ఐసిడిఎస్ సూపర్వైజర్, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ రైతు అధ్యక్షులు నాగేశ్వరరావు, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 17 మందికి జరిమానా

**- ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణచారి**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 17 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.10,000ల చొప్పునచ, ఒక డ్రైవర్‌కు రూ.15,000లు.. మొత్తం 18 మందికి రూ.1,85,000ల జరిమానా ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి కేసుల వివరాలు వెల్లడించారు. తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్లపై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 18 మంది ముద్దాయిలను 4వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా గౌరవ జడ్జి గ్రంధి శ్రీనివాస్ 17 మందికి ఒక్కొక్కరికి 10,000 చొప్పున, ఒక డ్రైవర్‌కు రూ.15,000లు మొత్తం 18 మందికి 1,85,000 జరిమానా అలాగే ఇందులో పదేపదే మద్యం, వాహనం నడిపిన డ్రైవర్లు ఐదుగురికి జరిమానా తో పాటు జైలు శిక్షగా తీర్పు చెప్పినారు. నిందితులు జైలు శిక్ష అనుభవించడంతోపాటు జరిమానా కూడా కట్టినారు. అలాగే రోడ్డుపైన వాహనదారులకు, పాదచారులకు ఇబ్బంది కలుగజేసే రోడ్డుకి ఇరువైపులా వ్యాపారాలు చేస్తూ ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న 31 మందిపై కేసులు నమోదు చేసి కోర్టు యందు హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.500 ల చొప్పున మొత్తం రూ.15,500ల జరిమానాగా స్పెషల్ కోర్ట్ ఇన్చార్జి, మూడవ అదనపు జ్యుడీషియల్ సివిల్ జడ్జి జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును ఎస్పీ అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

# ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం కింద పని కల్పించాలి

**- ఎమ్మెల్యే పులివర్తి నాని**



**తిరుప రూరల్, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీలో ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం కింద పని కల్పించాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. పాకాల మండలం కే వడ్డేపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచి వరలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ముందుగా సర్పంచి వరలక్ష్మి,రిటైర్డ్ ఎమ్మార్వో రమేష్ మాట్లాడుతూ నేంద్రగుంట పెనుమూరు మధ్య డబుల్ రోడ్డు వేయాలని, కే వడ్డేపల్లి లో పది పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలని, స్థానిక సమస్యలపై ఎమ్మెల్యేకి, కలెక్టర్‌కి విన్నవించారు. ఇంకా అధికారులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద 87 రకాల పనులు చేసుకోవచ్చునన్నారు. దీంతో గ్రామాలకు ఇతర వనరులు, ఆదాయం, అభివృద్ధి దిశగా ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు, అనధికారులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు టంగుటూరి ప్రకాశం పంతులు

**- మేయర్ డాక్టర్ శిరీష**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా నగర పాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన నగర మేయర్ డాక్టర్ శిరీష ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శప్రాయుడు అని, ఆయన్ను స్మరించుకోవడం మన బాధ్యతని మేయర్ అన్నారు. ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మేయర్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శప్రాయుడు అని, నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన వెంటనే ధీరోదాత్తుడు టంగుటూరి ప్రకాశం పంతులు 1940, 1950లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగుందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒక్కడు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణయక పాత్ర పోషించాడు. వారిని సన్మానించుకోవడం మన బాధ్యతని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆర్.సి. మునికృష్ణ, నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ రెడ్డి, ఉప కమిషనర్ అమరయ్య,డి.సి.పి.శ్రీనివాసన్ రెడ్డి,రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్ మేనేజర్ చిట్టిబాబు డి.ఈ రవీంద్రనాథ్ రెడ్డి, సూపరింటెండెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.



## వేర్వేరు కేసుల్లో 8 మంది ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

### -33 ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా బాలపల్లి అటవీ ప్రాంతంలోనూ, తిరుపతి జిల్లా చంద్రగిరి టవునులో 33 ఎర్రచందనం దుంగలు, కారును స్వాధీనం చేసుకుని, 8మంది స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.శ్రీనివాస్ అధ్వర్యంలో గురువారం రెండు టీమ్ లను ఆపరేషన్లలో భాగంగా అన్నామయ్య జిల్లా బాలపల్లి, భాకరపేట అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టాయి. ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కే. అల్లిబాషా టీమ్ స్థానిక అటవీ అధికారులతో కలసి సిద్దలేరు నుంచి కూంబింగ్ చేపట్టారు. వీరు శుక్రవారం ఉదయం రాజంపేట డివిజన్ బాలపల్లి బీటు పరిధిలో దాట్లు సమీపానికి చేరుకునే సరికి కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వీరిని టాస్క్ ఫోర్స్ టీమ్ చుట్టుముట్టే సరికి దుంగలను పడేసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే వీరిలో 6గురిని అదుపులోకి తీసుకోగలిగారు. వీరిని తమిళనాడు కల్లకురుచ్చి జిల్లాకు చెందిన చంద్రశేఖర్ (22), శంకర్ (29), వెంగటేశన్ (34), ఎంజీఆర్ (46), లక్ష్మణన్ (57), సెల్వరసు (21)లుగా గుర్తించారు. ఆప్రాంతంలో పడి ఉన్న 25ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఆర్ఐ (ఆపరేషన్స్) కే.సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ కేవీఎస్ కే లింగాధర్ టీమ్ తిరుపతి జిల్లా చంద్రగిరి వైపు కల అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టింది. కల్యాణి డ్యాం నుంచి ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేపట్టారు. భాకరాపేట రేంజి, నాగపట్ల సెక్షన్ పరిధిలోని నరసింగాపురం రైల్వే బ్రిడ్జి కింద కొందరు వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలను లోడింగ్ చేస్తూ కనిపించారు. వీరిని సమీపించడంతో గుర్తించిన స్మగ్లర్లను కారు నడుపుకుంటూ వేగంగా వెళ్లిపోయారు. వీరిని లింగాధర్ టీమ్ మోటారు సైకిళ్లపై చేజ్ చేసి, చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద అడ్డుకున్నారు. కారు డ్రైవరు సహా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. కారులో 7ఎర్రచందనం దుంగలు లభించగా, రైల్వే బ్రిడ్జి కింద ఒక ఎర్రచందనం దుంగ లభించింది. వీరిద్దరిని తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన హరిస్టాటిల్ రవి (30), రంజిత్ చిన్నపయ్యన్ (30)లుగా గుర్తించారు. కారు, 8ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని రెండు కేసులను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో నమోదు చేశారు. సీఐ సురేష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

## చిత్తూరులో కీచక మృగం...

- తల్లితో అక్రమ సంబంధం
- 14 ఏళ్ల బాలికపై మూడేళ్లుగా అత్యాచారం
- ఆలస్యంగా వెలుగులోకి
- పోలీసుల అదుపులో కీచకుడు

**చిత్తూరు బ్యూరో, మేజర్ న్యూస్:** కళ్ళు మూసుకుపోయిన ఓ కీచక మానవ మృగం నగరంలో ఓ మహిళతో అక్రమ సంబంధాన్ని నడుపుతూ 14 ఏళ్ల ఆమె కుమార్తె పై పుష్పవతి కాకముందు నుండి అత్యాచారానికి ఒడిగట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ కీచక మానవ మృగం 14 సంవత్సరాల బాలికను తరచూ భయభ్రాంతులకు గురి చేస్తూ అత్యాచారానికి ఒడిగట్టిన బాలిక భయంతో తన కన్న తల్లికి కూడా చెప్పుకోలేక కీచకుడు తన తల్లితో సహజీవనం చేస్తున్నాడని ఏదైనా చేస్తాడని భయంతో మిన్ను కుండిపోయింది... సభ్య సమాజం తలదించుకునేలా ఈ కీచకుడు కుమార్తె వయసు ఉన్న ఆ బాలికపై అత్యాచారాన్ని ఒడిగట్టడన్న విషయం విషయం బయటికి పోవడంతో కీచకునికి సమీప ప్రాంత ప్రజలు దేహశుద్ధి చేశారు. హృదయ విదారకరమైన సంఘటన సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... చిత్తూరు నగరంలోని స్థానిక వెంగళరావు కాలనీకి చెందిన నవీన్ అనే వ్యక్తికి చిత్తూరు లక్ష్మీ నగర్ కాలనీలో వివిధ నివాసాలలో పాచి పని చేసుకునే ఓ మహిళతో అక్రమ సంబంధం ఏర్పడింది. అక్రమ సంబంధం ఏర్పరచుకున్న మానవ మృగం నవీన్‌కు ఇదివరలోనే వివాహమై పిల్లలు కూడా ఉన్నారు. వారిని వదిలిపెట్టి ఆ మహిళతో సహజీవనం చేస్తున్నాడు. మానవ మృగం నవీన్ అక్రమ సంబంధం ఏర్పరచుకున్న ఆ మహిళకు కూడా ఓ కుమార్తె ఓ కుమారుడు ఉన్నారని తెలిసింది. ఆ మహిళ కుమార్తె ఈ నవీన్ పరిచయమైన సమయంలో ఆరవ తరగతి చదివేదని అప్పటినుండి వీరందరూ కలిసి మూడు సంవత్సరాల పాటు వెంగళరావు కాలనీ సమీపంలో ఉండేవారు. తల్లితో అక్రమ సంబంధం ఏర్పరచుకొని ఉన్న నవీన్ ఆ మహిళ పనులకు వెళ్లిన సమయంలో అప్పుడు 11 సంవత్సరాలు కలిగిన ఆ బాలికపై తరచూ లైంగిక దాడులకు పాల్పడేవాడని ఆ బాలిక తెలిపింది. ఈ నేపథ్యంలోనే ఆ బాలిక పుష్పవతి కావడం ఆది నుండి ఆ బాలికపై లైంగిక దాడికి పాల్పడుతున్న ఆ కీచక మానవ మృగం నవీన్ ఆ బాలికను భయపెట్టి అత్యాచారానికి ఒడిగట్టేవాడని ఎవరివద్దనైనా చెబితే బాలికను ఆ బాలిక తమ్ముడిని తల్లిని చంపేస్తానని బెదిరిస్తూ ఇలా మూడు సంవత్సరాల పాటు పలుమార్లు అత్యాచారాలకు ఒడిగట్టారని తెలిపింది. తనపై జరుగుతున్న అత్యాచారం గురించి అతనితోపాటు సహజీవనం చేస్తున్న తల్లికి చెప్పుకోలేక భయపడి ఆ బాలిక నరకయాతన అనుభవించిందని కూడా పోలీసుల విచారణలో బాలిక చెప్పడం హృదయ విదారకరం. ఈ తంతు అంతా మూడు సంవత్సరాలు వెంగళరావు కాలనీ సమీపంలోని జరగడంతో అక్కడి సమీప ప్రజలకు అనుమానం వస్తుందన్న నెపంతో నవీన్ అక్రమ సంబంధం పెట్టుకున్న ఆ మహిళతో పాటు చిత్తూరు నగరం స్థానిక గంగనపల్లి సమీపంలోని బివిఆర్ గార్డెన్ వద్ద వీరిని కాపురం పెట్టి అక్కడ కూడా ఆ మహిళ పనులకు వెళ్ళినప్పుడు ఆమె కుమార్తె పై తరచూ బలవంతంగా అత్యాచారాన్ని చేసేవాడు అని తెలిపింది. ఈ నేపథ్యంలో గురువారం మద్యం మత్తులో ఆ కీచక మృగం బాలికపై విచక్షణారహితంగా అత్యాచారానికి ఒడిగట్టడంతో భయపడ్డ ఆ బాలిక గగ్గోలు పెట్టుకొని బయటికి రావడం స్థానిక ప్రజలు గమనించి ఆ బాలిక తల్లికి తెలియజేయడంతో ఆ బాలిక తల్లి జహీరా భాను చిత్తూరు టూ టౌన్ సిఐ నెత్తి కంఠయ్య, ఎస్సై ప్రసాద్‌లకు ఫిర్యాదు చేయడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని ఆ కీచక మానవ మృగం అయిన నవీన్‌ను అదుపులోకి తీసుకొని చిత్తూరు మహిళ స్టేషన్ కు తరలించి మహిళా డిఎస్పి సుధాకర్ రెడ్డి ద్వారా కేసు నమోదు చేయించడం జరిగింది. ఈ మేరకు డిఎస్పి జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు సంఘటనకు సంబంధించిన దర్యాప్తును చేస్తున్నారు. దీనిపై డిఎస్పి సుధాకర్ రెడ్డిని వివరణ కోరగా సంఘటన జరిగింది వాస్తవమేనని దీనిపై పూర్తి సమాచారం అందిస్తామని అన్నారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు మరువలేనివి : డీఆర్ఓ

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** నిరుపేద కుటుంబంలో పుట్టి, ఆంగ్లేయులకు ఎదురొడ్డి పోరాటాలు సాగించి, భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం నకు తొలి ముఖ్యమంత్రి గా టంగుటూరి ప్రకాశం పంతులు అందించిన సేవలు మరువలేనివని జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం 1872 ఆగస్టు 23న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ, గోపాలకృష్ణయ్య దంపతులకు జన్మించారని తెలిపారు. వల్లూరులో ప్రకాశం ప్రాథమిక విద్యసాగింది. మద్రాసులో న్యాయశాస్త్రం చదివించారని తెలిపారు. 1907లో లండనులో బారిష్టరు కోర్సు పూర్తి చేశారని తెలిపారు. తన 35వ ఏట రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్షుడయ్యారని తెలిపారు. 1928 ఫిబ్రవరి మూడో తేదీన చెన్నైలో సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్రం కావాలంటూ ఉద్యమం నడిపించారని, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. 1953 నుంచి 1955 వరకు ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా సేవలు అందించారని, భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటులో టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు ఎంతో విలువైనవని, ఆంధ్రరాజకీయాలలో ప్రముఖంగా వెలు గొందిన వ్యక్తులలో ప్రకాశం ఒకరని, ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారని జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ భాష, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## యువతరం శాస్త్ర సాంకేతికతను, విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

### - ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** యువతరం శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత స్థితికి ఎదగాలని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆకాంక్షించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, క్షేత్ర కార్యాలయం, నెల్లూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతరిక్ష విశేషాల ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా అంతరిక్ష దినోత్సవం జరుగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ లోని గూడూరును భారత ప్రభుత్వం కార్యక్రమ నిర్వహణ కోసం ఎంపిక చేయటం ఆనందదాయకమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో యువతరం చైతన్యవంతం కావాలని, సమాజంలో ఇప్పటికీ అక్కడక్కడ కనిపిస్తున్న మూఢ నమ్మకాలు, సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమానికి విచ్చేసిన షార్ పూర్వ శాస్త్రవేత్త విశ్వనాథశర్మ మాట్లాడుతూ ఒకప్పుడు విదేశ సహకారంతో అంతరిక్ష ప్రయోగాలు చేసే స్థాయి నుంచి, ఇప్పుడు విదేశాలకు సహకారం అందించే స్థాయికి అంతరిక్ష రంగంలో భారత్ ఎదిగిందని, ఈ నేపథ్యంలో అంతరిక్ష రంగంలో విస్తృత అవకాశాలను యువత వినియోగించుకోవాలని సూచించారు. భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి మాట్లాడుతూ, చంద్రయాన్ -3 ప్రయోగం విజయవంతమైన ఆగస్టు 23ను భారత ప్రభుత్వం జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయమని, మొదటి కార్యక్రమాన్ని చారిత్రక విశేషం ఉన్న గూడూరులోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో నిర్వహించటం ఆనందదాయకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులకు అంతరిక్ష విశేషాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతి ప్రదానం చేశారు. ప్రభుత్వం తరపున విశ్వనాథ శర్మని సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ మాధవి, డి.ఆర్.డబ్ల్యూ కళాశాల కార్యదర్శి మెహర్ మణి, కోశాధికారి శ్రీ విద్యాసాగర్ సహా గూడూరుకు చెందిన పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామాలే దేశాభివృద్ధికి పట్టుకొమ్మలు

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** గ్రామాల దేశ అభివృద్ధికి పట్టుకొమ్మలని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. చిత్తూరు రూరల్ మండలం తుమ్మిందపాళ్యం గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభకు శుక్రవారం చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ విచ్చేశారు. తొలత నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, అనంతరం గ్రామ సభలో పాల్గొని ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనుల ఆమోదం కోసం గ్రామ సభ నిర్వహణ, అందుకు సంబంధించిన విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. గ్రామసభ ద్వారా గ్రామ అభివృద్ధికి అందరూ బాధ్యత తీసుకోవడం సంతోషదాయకం, స్థానిక పరిపాలన చరిత్రలో సరికొత్త సువర్ణాధ్యాయం, గ్రామ సభ ఊరు బాగు కోసం, మార్పు కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సెలవు దినాల్లో క్లాసులు నిర్వహిస్తే అడ్డుకుంటాం

**- ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తడుకు చందు**



**నాయుడుపేట అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెలవు దినాలలో క్లాసులు నిర్వహిస్తున్న హైస్కూలు కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయుడుపేట శాఖ ఆధ్వర్యాన ఎంఈఓ మున్నిరత్నంకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కుతూ యథేచ్ఛగా సెలవు దినాలలో క్లాసులు నిర్వహిస్తున్న వారి పట్ల విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరుఎత్తినట్టు వ్యవహరించడం సబబు కాదని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెలవు దినాలలో క్లాసులు నిర్వహిస్తున్నారు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఈ విద్యాశాఖ అధికారులపై తీవ్ర స్థాయిలో ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భరత్, తులసి, గణేష్ తదితరుల పాల్గొన్నారు.

## మహిళలపై హత్యచార ఘటనను ఖండిస్తూ ర్యాలీ




**కుప్పం, మేజర్‌న్యూస్:** స్థానిక డిగ్రీ కళాశాలలోని మహిళా సాధికారిత సెల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు మహిళల పై దాడులు, హత్యచార ఘటనలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడానికి పలు నృత్యాలు, డ్రామాలు ప్రదర్శించారు. కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్ మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరింత పటిష్ఠమైన చట్టాలను తీసుకొచ్చి వాటిని అమలు చేయాలని తెలిపారు. కళాశాల ప్రిన్సపాల్ డి.సుధారాణి మాట్లాడుతూ కోల్ కత్తాలో జరిగినటువంటి ఘటనలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక పౌరుడికి ఉందని తెలిపారు. ఈ సంధర్భంగా బస్టాండ్ కూడలిలో విద్యార్థులు తమ ఉపన్యాసాలు, నృత్యాలు ద్వారా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారిత సెల్ కో ఆర్డినేటర్ ఆశ, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఘన స్వాగతం పలికిన కోట వినుత



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ రైల్వే కోడూరు, మైసూరావారి పల్లి గ్రామంలో నిర్వహించే గ్రామ సభలో పాల్గొనేందుకు విచ్చేశారు. పవన్ కళ్యాణ్‌కి తిరుపతి విమానాశ్రయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి కోట వినుత చంద్రబాబు ఘన స్వాగతం పలికారు.

## ఎమ్మెల్యే నానికి యువ నాయకులు సన్మానం



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** పాకాల మండలంకే వడ్డేపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభ అనంతరం కావలి వారిపల్లి పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నక్కల వేణుగోపాల్, బోల్లినేని చిట్టిబాబు నాయుడు, కావాలి బాలరాజు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని గజమాలతో సత్కరించడం జరిగింది.

## 14201 మద్యం బాటిల్ ధ్వంసం




**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మాంబట్టు సెజ్ పక్కన ఉన్న కొండూరు చెరువులో 20 లక్షల రూపాయల విలువ గల 14201 మద్యం బాటిల్లను సెబ్ అధికారులు జెసిబి సహాయంతో ధ్వంసం చేశారు. అనంతరం సెబ్ అధికారి జె రమేష్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సూళ్లూరుపేట, వాకాడు,తడ ప్రాంతాలలో అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాల ను స్వాధీనం చేసుకొని వాటిని పై అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం జెసిబి సాయంతో ధ్వంసం చేస్తున్నామని సబ్ అధికారి తెలిపారు. అంతేకాకుండా మద్యంతోపాటు పట్టుబడ్డ వాహనాలను సీజ్ చేసినట్లు వాటిని వేలంపాట ద్వారా విక్రయించడం కూడా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట వాకాడు సెబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభవృద్దే ప్రభుత్వ లక్ష్యం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గ్రామాల నుఅభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని వెదురుకుప్పం ఏవో హరిబాబు నాయుడు అన్నారు. శుక్రవారం పచ్చి కపల్లం లో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ సభలు జరిగాయి. గ్రామసభలో ఏవో మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధిపరిచి వాటిని బలోపేతం చేయడమే ప్రభుత్వం సంకల్పమని, దీనికి గ్రామ సభలు ఎంతగానో తోడ్పాటును ఇస్తాయన్నారు. ప్రజలందరూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా మండలంలో 25 పంచాయతీలలో గ్రామ సభలు జరిగాయి. కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నడుంబిగిద్దాం

**- జిల్లా టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్**




**చిత్తూరు, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో దేశాభివృద్ధి చెందుతుందని అలాంటి గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం అని జిల్లా తెలుగుదేశం పార్టీ యాదవ సాధికారత సంఘ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం గంగాధర్ నెల్లూరు మండలం నెల్లేపల్లి పంచాయతీలో సర్పంచ్ గంగా యాదవ్ ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు నడుం బిగించాలని వారికి అండగా ప్రతి ఒక్కరు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి పార్టీల ప్రభుత్వంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్యను ఉమ్మడిగానే పరిష్కరించి ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలను నిర్వహించి ఆ గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలను గైకొని ఆ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా చూస్తున్నారని అన్నారు. పల్లెలు గ్రామీణ ప్రాంతాలు దేశాభివృద్ధికి పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద ఉపాధి హామీలకు లబ్ధి చేకూర్చడం కోసం గ్రామసభలు ఏర్పాటు జరిగిందని అందులో భాగంగా నెల్లేపల్లి పంచాయతీలో నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసి జిల్లాలో ఉన్న గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. అదేవిధంగా నెల్లేపల్లి పంచాయతీలో ఉన్న పలు సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా అడుగులు వేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాజు నాయుడు, వెంకటపతి రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, జయరాం రెడ్డి వైస్ ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాసులు నాయకులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నుండి తిరుపతికి పల్లె వెలుగు బస్సు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నుండి కరకంబాడి తిరుపతి మీదుగా పల్లె వెలుగు సర్వీస్ శ్రీకాళహస్తి నుండీ కరకంబాడీ మీదుగా ప్రారంభించాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. శ్రీకాళహస్తి నుంచి కరకంబాడి మీదుగా పల్లె వెలుగు సర్వీస్‌ను ప్రారంభం చేసే దిశగా ఎమ్మెల్యే ఆదేశాలతో నిర్వహించిన శ్రీకాళహస్తి డిపో మేనేజర్ కరకంబాడి మీదుగా ఏపీఎస్ ఆర్టీసీ పల్లె వెలుగు సర్వీస్‌లు కొనసాగించాలి అని తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం సుబ్బయ్య ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికు విజ్ఞప్తి చేయడంతో ఆయన సత్వరం చరవాణిలో తిరుపతి ఆర్ఎమ్‌కు తెలియజేసి వినతిపత్రం ఇవ్వమని సుబ్బయ్యకి తెలియజేశారు. వినతి పత్రం అందుకున్న ఆర్ఎమ్ చెంగల్ రెడ్డి శ్రీకాళహస్తి డిపో మేనేజర్ రాజ వర్ధన్ రెడ్డికు వెంటనే బస్‌ను నిర్వహించి శ్రీకాళహస్తి నుండి కరకంబాడి మీదుగా అందుబాటులో ఉండే విధంగా విద్యార్థులకు కల్పించాలని డిపో మేనేజర్ వర్ధన్ రెడ్డికు తెలియజేశారు. డిపో మేనేజర్ వెంటనే రోడ్డు మ్యాప్‌ను పరిశీలించి శుక్రవారం ఉదయం గంటలకు శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోనుండి బస్సును ప్రారంభంచిండం జరిగింది. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శీ షాకీర్ ఆలీ. తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం సుబ్బయ్య విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



## ఘనంగా టంగుటూరు ప్రకాశం జయంతి



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో టంగుటూరి ప్రకాశం 152వ జయంతి పురస్కరించుకొని వారిని స్మరించుకుంటూ పరిపాలన భవనం ఎదురుగా ఉన్న టంగుటూరి ప్రకాశం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ అప్పారావు మరియు రిజిస్టర్ భూపతి నాయుడు, నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ గుర్రం కొండ, కార్యదర్శి నెల్లూరు సుబ్రహ్మణ్యం, వైస్ ప్రెసిడెంట్ మురళి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కోఆర్డినేటర్ మనోజ్ కుమార్ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా టెన్ని కాయిట్ సబ్ జూనియర్ జిల్లా జట్ల ఎంపిక

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో శుక్రవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా టెన్ని కాయిట్ సబ్ జూనియర్ జిల్లా జట్ల ఎంపికలకు వివిధ పాఠశలల విద్యార్థినీ విద్యార్థులు 60 మంది పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా టెన్ని కాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బండి శ్యాంసుందర్రావు పాల్గొని ప్రసంగిస్తూ బాలికల జట్టు బి. నమృత జిల్లా ప్రజా పరషత్ హైస్కూల్ సైదాపురం, కె. రోహిత జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ అత్తివరం ,జి. సింధు ప్రియ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ విందూరు, బి.సాయి మేఘన జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ అత్తివరం, బాలుర జట్టుకు సిహెచ్. శ్రీనివాసతేజ మైకా మైనింగ్ లేబర్ వెల్ఫేర్ హైస్కూల్, కె. వినోద్ మహాత్మ జ్యోతిరావు పూలే ఎపిబిసి హైస్కూల్, టి.నందకిషోర్ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ అత్తివరం, ఎం.లక్షిత్ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ కొండాగుంట వారు రాష్ట్ర జట్టుకు ఎంపిక అయ్యారన్నారు. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర జట్టు కు ఎంపిక అయిన బాల బాలికలకు సీనియర్ టెన్ని కాయెట్ కోచ్ లచే శిక్షణా శిబిరం ను ఎర్పాటు చేసి వారి నైపుణ్యాన్ని మెరుగు పడేదానికి ఉపయోగ పడతాయి అని అన్నారు. చదువుతో పాటు క్రీడలలో రాణించి మీ శరీర దారుఢ్యంను పెంపొందించుకుని భవిష్యత్తులో మీరందరూ మంచి క్రీడాకారులు క్రీడాకారునులుగా గుర్తింపు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టెన్ని కాయిట్ ఉపాధ్యక్షుడు పైడి కోటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ పి భాస్కర్ ఈసీ మెంబర్ కే మల్లికార్జున తిరుపతి జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు కరీముల్లా ఖాన్, వివిధ పాఠశాలల నుండి 60 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రావులపాడు గ్రామంలో గ్రామ సభ విజయవంతం



**నాయుడుపేట రూరల్, మేజర్‌న్యూస్:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల విజయ శ్రీ ఆదేశాల మేరకు పెళ్లకూరు మండలం రావులపాడు గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఈ సభకు ముఖ్య అతిథులుగా అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రవీణ పంచాయతీ సెక్రెటరీ సుజాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు మరియు సర్పంచ్ పెంచలమ్మ,గ్రామ నాయకులు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నాయకులు కేవీ నాయుడు, బాలచంద్ర నాయుడు, మోహన్ నాయుడు, అంజూరు భాస్కర్, పెళ్లకూరు రవి, ఎ.వెంకట రత్నం, ఇతర నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం..
## విలవిల పోయిన గ్రామసభలు



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ అంత్యంత ప్రతిష్టాత్మకంగా, మునుపటి ఏ ప్రభుత్వం చేయని ఆలోచనతో ఒక్కసారిగా రాష్ట్రంలో 13,326 గ్రామ పంచాయితీలలో గ్రామ సభలు నడపాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కానీ వరదయ్య పాలెం మేజర్ పంచాయతీ అధికారులు ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి సమయం 10 గంటలు దాటిన ప్రభుత్వ అధికారులు హాజరు కాక పోవడంతో తమ సమస్యలను ప్రభుత్వ అధికారులు కు తెలియపరచడానికి ఎంతో ఆశతో ఉదయం 8 గంటల నుండి వేచి చూసి అసహనంతో ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రజలు, నాయకులు వెనుతిరిగి వెళ్లి పోయారు.

## గ్రామసభల ఆమోదంతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** గ్రామసభల ఆమోదంతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడానికి వీలుంటుందని ఎంపీడీఓ అబ్దుల్ రహీం అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయ తీల్లో త్యేక గ్రామసభలు నిర్వహించారు.



ఇందులో భాగంగా కోగిలేరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ రమేష్ బాబు అధ్యక్షతన కోగిలేరులో ప్రత్యేక గ్రామసభ నిర్వహిం చారు. ఈ గ్రామసభలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతుల కల్పన,మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులను గ్రామసభ ద్వారా ఆమోదం పొంది పనులను చేసుకోవడానికి వీలుంటుందన్నారు. ఏపీఓ చిన్నరెడ్డెమ్మ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను గ్రామ ప్రజలకు వివరించారు. నాయకులు గ్రామాల అభివృద్ధికి, రైతులు వ్యక్తిగత పనులను గుర్తించి గ్రామసభ దృష్టికి తీసుకువచ్చి ఆమోదం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్, వీఆర్వో సుధాకర్, సచివాలయం సిబ్బంది, నాయకులు చెంగారెడ్డి, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, శివయ్య, పరమేశ్వర, సుబ్రమణ్యం, వేణుగోపాల్, తిరుమలేష్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకాపురంలో గ్రామసభ

**నాయుడుపేట రూరల్, మేజర్‌న్యూస్:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మరియ డిప్యూటీ సీఎం గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల విజయ శ్రీ ఆదేశాల మేరకు శుక్రవారం ద్వారకాపు రంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సీనియర్ అసిస్టెంట్ హరిహర రెడ్డి, విలేజ్ సెక్రటరీ కదిరి శ్రీహరి, ఇంజనీర్ అసిస్టెంట్ పి సురేంద్ర, వెల్ఫేర్ అసిస్టెంట్ డి నవీన్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ శిల్ప, సర్పంచ్ బాసిరెడ్డి శ్రావణి, నాయకులు దయాకర్ నాయుడు, మణి,చంద్ర, గ్రామస్తులు ఈ సభకు హాజరయ్యారు.



## బంగారమ్మ ఆలయంలో గణపతి పూజ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేకంలో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహాగణపతి హోమం, నవగ్రహ హోమం, త్రిమూర్తి త్రిశక్తి దేవతా హోమం, లఘు పూర్ణాహుతి తీర్థ ప్రసాదాలు వినియోగం, సాయంత్రం గణపతి పూజ పుణ్యాహవాచనం, మహా శాంతి హోమం, కుంకుమ పూజ, అష్టలక్ష్మి హోమం, విశేష ద్రవ్య సహిత మూల మంత్ర హోమం, బింబ వాస్తు, శయనాధివాసము తీర్థ ప్రసాద వినియోగ, ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాశిం సునీల్




**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని మోమిడి,వరగలి గ్రామాలలో శుక్రవారం జరిగిన గ్రామ సభలలో గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. అధికారులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని, ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టి కి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. తెలుగుదేశం,బి.జె.పి,జనసేన పార్టీలు అన్నీ కూడా ప్రజల సమస్యల పైన, అభివృద్ధి గురించే పరితపిస్తున్నారని,మీ ఎమ్మెల్యేగా నేను కూడా ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఇంకా ఈ కార్యక్రమంలో చిల్లకూరు మండలాధ్యక్షుడు ఉచ్చురు. వెంకటేశ్వర రెడ్డి, పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి,మన్యం శీనయ్య, మేగనూరు వెంకటకృష్ణయ్య, ముచ్చకాయల నందకుమార్,గుండాల లీలావతి, నెలటూరు చిరంజీవి, మూగ శంకరయ్య,కోట సతీష్, పెజ్జాయి ప్రవీణ్ రెడ్డి, ఒబ్బాయి శివకుమార్, సురేష్, సుమలత,ఉడత రాజయ్య,ఉడత శ్రీనివాసులు,మేకల కుమార్, రాజశేఖర్ రెడ్డి, జనసేన నాయకుడు ఆకుల సుధీర్,బిజెపి నాయకులు నాగరాజు, నాగార్జున, తహశీల్దార్ శ్రీనివాసరావు, రూరల్ సి.ఐ, ఎస్.ఐ సురేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉరూరా విజవంతంగా గ్రామసభలు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామ సభలు అన్ని పంచాయతీలలో ఒకేసారి జరపాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు మండలంలోని 24 పంచాయతీలలో ప్రతి పంచాయతీ నందు సర్పంచ్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించారు.ఇందులో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె సురేష్ బాబు చావాలి, తల్వాయిపాడు, నెలుబల్లి,కొత్తూరు పంచాయతీలలో జరిగిన గ్రామ సభలలో వారు




ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని వారంత కూర్చుని గ్రామాభివృద్ధి మీద నిర్ణయాలు తీసుకొనేలా, ప్రజాస్వామ్య స్ఫూర్తితో, పారదర్శకంగా నిధులు వెచ్చించుకొనేలా గ్రామ సభలను ప్రభుత్వ ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉన్న ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజులు పనులు కల్పించాలని,పని చేసిన ప్రతి ఒక్క కూలికి 15 రోజుల లోపు వేతనాలు చెల్లించడం జరుగుతుందని వారు తెలిపారు.గ్రామ సభ,మండల పరిషత్, జిల్లా పరిషత్ ఆమోదం తెలిపిన పనులు మాత్రమే ఉపాధి హామీలో చేపట్టాలని తెలిపారు.అదేవిదంగా మండలంలోని 24 పంచాయతీలలో భాగంగా చెంబేడు, శిరసనంబేడు, బంగారమ్మ పేట, అర్ధమాల పంచాయతీలలో పండుగ వాతావరణంవలె గ్రామ సభలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు తహసీల్దార్ ద్వారక నాద్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారులు జి. ప్రవీణ,విద్యా శాఖ అధికారి మించల శంకరయ్య, పంచాయతీ కార్యదర్శులు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మన టీడీపీ, ఏపీపీ, భవిష్యత్తు గ్యారంటీ కరపత్రం ఆవిష్కరణ



**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** టీడీపీ ఆదేశానుసారం తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ నివాసం వద్ద మన టీడీపీ, ఏపీపీ, భవిష్యత్తు గ్యారంటీ ద్వారా కంటెంట్‌ను షేర్ చేయడంలో టాప్ పర్ఫార్మన్స్‌గా నిలిచినందుకు అభినందలు తెలుపుతూ వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పంపిన ప్రశంసాపత్రములు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి నగర పార్టీ , రాష్ట్ర, జిల్లా, మహిళా, యువత, సమన్వయ కమిటీ నాయకులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఏడవ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కోర్టు. సివిల్ కోర్టు జడ్జి సముదాయాలు ప్రారంభం



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలో గతంలో నిర్మితమైన రెండు భవన సముదాయాల కోర్ట్ భవనంపై మొదటి అంతస్తు లో నూతనంగా నిర్మించిన 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్ట్. సివిల్ జడ్జి కోర్ట్ (సీనియర్ డివిజన్) భవనాలను వర్చువల్ విధానంలో ఆం.ప్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ అమరావతి నుండి ప్రారంభించగా. గూడూరు కోర్ట్ సముదాయం సభా ప్రాంగణం లో ప్రిన్సిపల్ జిల్లా. సెషన్స్ జడ్జి నెల్లూరు డా. సి.యామిని, 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి షమ్మి పర్వీన్ సుల్తానా బేగం గూడూరు, బి. రాజేష్, సివిల్ జడ్జి కోర్ట్ (సీనియర్ డివిజన్), బి.వి సులోచన రాణి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పీ. భాస్కర్ రావు, గూడూరు, వి. చంద్ర శేఖర్ రెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులు ఎస్పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఏపీ వారు పాల్గొన్నారు.

## శ్రీ చెంగాళమ్మ సన్నిధిలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో కాళంగి నది ఒడ్డున వెలసి ఉన్న ఆంధ్రా తమిళ నాడు రాష్టాల భక్తుల కొంగు బంగారం శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం లో శ్రావణ శుక్రవారం సందర్భముగా సామూహిక వరలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు,ఆలయ ఆవరణం లోని ఆస్థాన మండపం లో అమ్మణ్ణి ఉత్సవ విగ్రహాన్ని కొలువు తీర్చి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. అమ్మణ్ణి ఎదుట వేదపండితులు ముందుగా కలిశ స్థాపన చేసి ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు జరిపించారు, ఇంచార్జి కార్యనివాహన అధికారి శ్రీనివాస బాబు పర్యవేక్షణలో ఉభయదాతలు చిట్టేటి పెరుమాళ్ ,కర్లపూడి సురేష్,దర్శి శ్రీనివాసులు,భాస్కరాచారి దంపతుల సహాయ సహకారాలతో ముందుగా గణపతి పూజతో వరలక్ష్మి వ్రత పూజలను ప్రారంభించారు, అమ్మణ్ణి ఎదుట మహిళలు కూర్చుని ఆలయం వారు అందించిన పూజ సామగ్రితో కలిశ స్థాపన చేసి అమ్మవారికి పసుపు ,కుంకుమలతో పూజలు చేసి వరలక్ష్మి వ్రత పూజలు చేశారు. ఈ పూజల్లో ఆలయ మాజీ ట్రస్ట్ చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ చంద్రశేఖర్ రెడ్డి, ఓలేటి బాల సత్యనారాయణ, మన్నెముద్దు పద్మజ, ముంగుర అమరావతి, అమ్మణ్ణి సేవకులు పాల్గొన్నారు. ఈ పూజల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి చిట్టేటి పెరుమాళ్ దంపతులు పూజ చేసిన మహా లక్ష్మి అమ్మవారి బొమ్మ ఉన్న బిళ్లలను అందించారు.



# మేయర్‌ను కలిసిన గ్రేటర్ జైపూర్ బృందం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గ్రేటర్ జైపూర్ మునిసిపల్ కార్పొరేషన్ నుండి ఇంజినీరింగ్ పారిశుధ్య విభాగాలకు చెందిన ఏడుగురు సభ్యులతో కూడిన అధికారుల బృందం, పారిశుధ్య కమిటీ చైర్మన్‌లు తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, ప్రోసెసింగ్ ప్లాంట్లను వాటి మెరుగైనపనితీరును అవలంబిస్తున్న వినూత్న విధానాలను పరిశీలించుటకు రెవెన్యు టాక్స్ నందు గల అభివృద్ధిని, అవలంబిస్తున్న విధానాలను తెలుసుకొనుటకు శుక్రవారం తిరుపతి నగరాన్ని సందర్శించారు. అందులో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీషను మర్యాదపూర్వకంగా కలిసి గ్రేటర్ జైపూర్‌ను సందర్శించాలని కోరారు. మేయర్ గ్రేటర్ జైపూర్ బృందంతో మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థ అన్నివిధాలసహాయ సహకారాలు అందిస్తామని బృందంవారికి తెలియజేశారు. అనంతరం నగరంలో అభివృద్ధి మొదలుకు వాటిపై వి.సీ హాల్ నందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభివృద్ధి పనులను సంబంధించి అధికారులు గ్రేటర్ జైపూర్ బృందంకి తెలియజేశారు. ఈకార్యక్రమంలో మేయర్‌తో పాటు అదనపు కమిషనర్ చరణ్‌తేజ్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి యువఅన్వేష్, కార్పొరేటర్ నారాయణ, రెవెన్యూ అధికారి సేతు మాధవ్, సూపర్డెంట్ రవి, జైపూర్ బృందం కమిటీ చైర్మన్ కిషోర్ ప్రజాపతి, డిప్యూటీ కమిషనర్ పారిశుధ్యం భరద్వాజ్, అసిస్టెంట్ ఇంజనీర్ ఓం ప్రకాష్ కాల, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రదీప్ కుమార్ మిశ్రా, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మనోహర్ ఆచార్య, కార్పొరేటర్ అభయ్ పురోహిత్, రామ్ స్వరూప్ మీనా పాల్గొన్నారు.

# సిజీహెచ్‌ఎస్ పర్యవేక్షణకు ప్రత్యేక అడిషనల్ డైరెక్టర్‌ని నియమించండి

### తిరుపతి ఎంపీ గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎంపీ డా.మద్దిల గురుమూర్తి నేడు ఢిల్లీలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ రోలోసింగ్‌తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే అయిదు నగరాలలో సిజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్లు ఉన్నాయని కొత్తగా తిరుపతి నగరంలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కానుందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వెల్‌నెస్ సెంటర్‌లలో మొత్తం 23,326 మంది కార్డ్ హోల్డర్లు ఉన్నారని 56,951 లబ్ధిదారులుగా నమోదు చేసుకున్నారని, పదవీ విరమణ కారణంగా లబ్ధిదారుల సంఖ్య మరింత పెరుగుతుందని ఆమెకి వివరించారు. రాష్ట్రాల పునర్విభజన తర్వాత కూడా, వెల్‌నెస్ సెంటర్‌లను తెలంగాణ రాష్ట్రానికి చెందిన సిజీహెచ్‌ఎస్ హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ నియంత్రణ, పర్యవేక్షణలోనే ఉన్నాయని ఆమెకి తెలియజేసారు. శస్త్ర చికిత్సలు, ప్రత్యేక చికిత్స, బిల్లుల రీయింబర్స్‌మెంట్, మందుల జారీకి సంబంధించిన అన్ని అనుమతులు సిజీహెచ్‌ఎస్ హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ పరిధిలోని అంశాలు కావడం ఆంధ్రప్రదేశ్ వెల్‌నెస్ సెంటర్‌లకు హైదరాబాద్ నగరం దూరంగా ఉండటంతో పలు రకాల అనుమతులు, మందులు మొదలైన వాటిని పొందడంలో జాప్యానికి కారణమవుతోందని రోలోసింగ్‌కి వివరించారు. ఆంధ్రప్రదేశ్ వెల్‌నెస్ సెంటర్‌ల పర్యవేక్షణ, పరిపాలన, కార్యకలాపాల కోసం రాష్ట్రానికి అడిషనల్ డైరెక్టర్ అవసరం ఉందని డైరెక్టర్ జనరల్ దృష్టికి తీసుకెళ్లానని, ఈ విషయాన్నీ పరిశీలించి తగు చర్యలు చేపడతామని ఆమె తెలియజేసారని తిరుపతి ఎంపీ గురుమూర్తి తెలియజేసారు.



# పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనే ముఖ్యమంత్రి లక్ష్యం

### ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** పేదరికనిర్మూలన, గ్రామాల్లో మౌలిక వస్తువులు కల్పన, ప్రజాభివృద్దే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని సులూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. ఆమె మండల పరిధిలో శుక్రవారం నిర్వహించిన వెదురుపట్టు పంచాయితీ గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏమాత్రం అభివృద్ధి జరిగిందో, లేదో తెలియదు కానీఉమ్మడి తెలుగుదేశంపార్టీ పాలనలోపేదరిక నిర్మూలన, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ కాలనీలోనివసిస్తున్న ప్రతి కుటుంబంలో అర్హులైన వారికి ఉపాధిహామీ పనుల్లో స్థానం కల్పించాలన్నారు. కాలనీల్లో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు. వ్యవసాయ, ఉపాధి, రోడ్లు, స్మశానాలకు రహదారులు, మంచినీటి సౌకర్యం వంటి పనులపై ప్రతిపాదనలు చేశామన్నారు. ఎమ్మెల్యేని మాజీ సర్పంచ్ మనోహర్‌రెడ్డి, నాయకులు శాలువాతో సన్మానించా రు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శైలకుమారి, ఎంపీడీవో రఘురామయ్య, ఎంఈఓ కృష్ణయ్య, ఏడి అనిత, ఏఓ కిరణ్మయి, వెలుగు ఏపిఎం పద్మావతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత, మండల పార్టీ అధ్య క్షుడు శ్రీనివాసులునాయుడు, మాజీఅధ్యక్షులు రామంజి, శ్రీని వాసులు, వెదురుపట్టు సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఇట్టిగుంట రత్నయ్య, ఎస్సీసెల్ అధ్యక్షులు గోను జకరయ్య, మైనారిటీ అధ్యక్షులు షేక్ సబీర్,మాజీ సర్పంచులు మనోహర్‌రెడ్డి, పరంధామయ్య, ఆరోగ్య సిబ్బంది, సుధాకర్, అమరావతి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తి కళాకారుడు వేలాయుధం శ్రీనివాసులకు అరుదైన అవకాశం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శిల్పగురు అవార్డు గ్రహీత, కలంకారీ కళాకారుడు వేలాయుధం శ్రీనివాసులుకు అరుదైన అవకాశం వచ్చింది. పారిస్ పారా ఒలింపిక్స్ ముగింపు సంబరాల్లో నిర్వహించే ప్రదర్శనలో శ్రీకాళహస్తికి ప్రతిష్టాత్మకమైన కలంకారీ కలను అక్కడ ప్రదర్శించే అవకాశం కలిగింది. పారిస్ పారా ఒలింపిక్స్‌లో సెప్టెంబర్ 5వ తారీఖు నుంచి 9 వరకు పారిస్ నందు కలంకారి కలను అక్కడ ప్రదర్శించే అవకాశం లభించింది. ఈ మేరకు భారత ప్రభుత్వం తరఫున ఆహ్వానం అందినట్లుఆయన తెలిపారు. ఈ సందర్భంగా వేలాయుధం శ్రీనివాసులుకు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కళాకారులను గుర్తిస్తూ వారికి సముచిత స్థానాలు కల్పిస్తూ దేశ విదేశాల్లో తమ కళను ప్రదర్శించే విధంగా అవకాశాలు కల్పిస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు, సెప్టెంబర్ 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పారిస్ పారా ఒలింపిక్స్ ముగింపు సంబరాల్లో కలంకారి కలలో అక్కడ ప్రదర్శించేందుకు తనకు అవకాశం లభించిందని, భారత దేశం మొత్తం మీద ఐదు మందికి మాత్రమే అవకాశాలు లభించిందని, అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ తరఫున తనకు అవకాశం ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


జనం కోసమే నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116


# జాతీయ సంస్కృత విద్యాలయంలో ఘనంగా నేషనల్ స్పేస్ డే

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** భారతదేశ ప్రభుత్వం, యుజిసి ఆదేశం అనుసరించి విశ్వవిద్యాలయంలో నేషనల్ స్పేస్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఆర్‌ఎస్ రిటైర్డ్ ఆఫీసర్ ఏ.పురుషోత్తం నాయుడు, తిరుపతి రీజినల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే శ్రీనివాస్ నెహ్రూ, విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ డా.కె.సాంబశివమూర్తితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ స్పేస్ సెంటర్ సంబందించిన అంశాలలో భారతదేశం ఎంతో పురోగతిని సాధించింది, సైన్స్ పట్ల సమాజికానికి మరిన్ని వైజ్ఞానిక అంశాలనుచక్కగా తెలియజేస్తూ ముందుకు వెళ్లాలని ఆయన వివరించారు. తిరుపతి రీజినల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ నెహ్రూ మాట్లాడుతూ స్పేస్ డే యొక్క ప్రాముఖ్యత ఆయన వివరించారు. గత సంవత్సరం చంద్రయాన్ 3 విజయవంతంగా మనం నిర్వహించడం ఎంతో ఆనందకరమని, ఆ యొక్క శుభ తరుణాన్ని మనం స్మరిస్తూ సైన్స్ పట్ల, స్పేస్ పట్ల విద్యార్థుల్లో అవగాహనాన్ని పెంపొందించడం కొరకు భారత ప్రభుత్వం నేషనల్ స్పేస్ డేగా ఆగస్టు 23ని గుర్తించి నిర్వహిస్తున్నదని అదేవిధంగా ఈ స్పేస్‌కు సంబంధించిన అనేక అంశాలను, ఆయన పి.పి.టి ద్వారా ప్రజెంట్ చేసి, విద్యార్థులలో అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం ఇన్చార్జి రిజిస్ట్రార్ డా.కె.సాంబశివమూర్తి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ద్వారా ప్రత్యేకించి, జ్యోతి శాస్త్రంలో ఉన్నటువంటి అంతరిక్ష సంబంధించిన విషయాలను ఆధునిక విద్యార్థులకు చక్కగా, స్పష్టంగా, సరళంగా తెలియజేస్తూ వారిలో అంతరిక్ష సంబంధించిన రీసెర్చ్‌ను పెంపొందిస్తున్నామన్నారు. ఇటువంటి చక్కటి కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకమని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అకాడమిక్ అఫైర్స్ డీన్ ప్రొ.విష్ణుభట్టాచార్యులు, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొ.దక్షిణామూర్తి శర్మ, డీన్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొ.పి.వెంకట్రావు, సాహిత్య సంస్కృతి డీన్ ప్రొ.సత్యనారాయణ ఆచార్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్గా హిందీ విభాగం సహాయక ఆచార్యులు డా.వేద ప్రకాష్ బోర్కర్ వ్యవహరించి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకులు డా.జి.నాగలక్ష్మి సభాసంచాలకులుగా వ్యవహరించి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం యొక్క అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## కుట్టు మిషన్ల పంపిణీ



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరు బాలాజీ నగర్ లోని ప్రగతి ఆఫీస్ నందు ఫ్లాష్ రెడీమేడ్స్ షాప్ అధినేత పొనక మల్లికార్జున్ రెడ్డి సహకారంతో నెల్లటూరు గ్రామానికి చెందిన ఇద్దరు నిరుపేద మహిళలు రత్నమ్మ,లక్ష్మి, మిఠాత్మకూరు గ్రామానికి చెందిన ఎల్లసిరి సుస్మిత, ముగ్గురు మహిళలకు జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో 3 కుట్టు మిషన్లును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి చేతుల మీదగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, హరినాథ్ రెడ్డి టిడిపి నాయకులు, తోట శివకుమార్, ఏసుపాక పెంచలయ్య నేల్లబల్లి మనోజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్రావు , ప్రభాకర్ , కెఆర్ఎం .కోట వెంకటేశ్వర్లు. శివ కుమార్ రెడ్డి, వెంకట కృష్ణయ్య, నక్క రామకృష్ణ, పిల్లిల్ల శ్రీనివాసులు, పోతిరెడ్డి పెంచలయ్య. కృష్ణారెడ్డి, చిన్న, నాగరాజు. సంచి ముని ప్రసాద్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

23సీటీఆర్33 సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్న ఎంజీఎం యాజమాన్యం

## గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్ :** నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు ఎన్.ఎస్.ఎస్ యూనిట్. నారాయణ మెడికల్ కళాశాల లోని బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా రక్త నిధి హెమటాలజిస్టు యశోవర్ధన్ రక్తదానం గురించి విద్యార్థుల కు కు అవగాహన కల్పించారు. 150 మంది విద్యార్థులు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. రవిప్రసాద్. డీన్ డా.కె. విశ్వక్సేన రెడ్డి మాట్లాడుతూ విపత్తుల తర్వాత ఈ రక్త నిధి అవసరమైన వ్యక్తులకు సహాయపడుతుంది, ఇలాంటికార్యక్రమాలుఎన్.ఎస్.ఎస్ తరపున నిర్వహించి సమాజంలోని వ్యక్తులకు సహాయపడుతుంది. ప్రిన్సిపాల్ తమ కళాశాల విద్యార్థులను అభినందించారు. ఇదే విధంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేలా విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ అధికారి కోటేశ్వర్ రావు ఏట కొండారెడ్డి అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## డైట్లో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ లో జాతీయ అంతరిక్ష దినోత్సవం మరియు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి డైట్ ప్రిన్సిపాల్ తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ వైస్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసి సమావేశంలో వారు మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతుల యొక్క గొప్పతనాన్ని వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీలు పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోటీలలో గెలుపొందిన వారికి మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధానం చేసి మన భారత దేశ ఖగోళ శాస్త్రాల్లో సాధించినటువంటి విజయాల గురించి వివరించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రభాకర్ మహమ్మద్ రఫీ రెడ్డి వెంకటరమణ శ్రీనివాసులు రెడ్డి దేవప్రసాద్ అనిత మేడం పాల్గొనడం జరిగినది.

## ఎంజీఎం విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి ఐఐటి క్యాంపస్‌లో నిర్వహించిన సెలబ్రేటింగ్ స్పేస్ యన్ ఇంటర్ స్టెల్లార్ ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తిలోని ఎంజీఎం స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ కాంపిటీషన్లో పి.పోషిత ఆరవ తరగతి క్లాస్ ఫస్ట్ ప్రైజ్ సాధించింది. టెన్త్ క్లాస్ విద్యార్థి బి. గంగా డ్రాయింగ్‌లో ఫస్ట్ ప్రైజ్ సాధించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 19 విద్యార్థులు పాల్గొనగా 17 మంది విద్యార్థులు పార్టిసిపేట్ సర్టిఫికెట్స్ అందుకున్నారు. నేషనల్ స్పేస్ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ఫస్ట్ ప్రైజ్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ఎంజీఎం సంస్థల్లో విద్యార్థిని విద్యార్థులు ను స్పోర్ట్స్. సైన్స్ అండ్ టెక్నాలజీ పరంగాను విద్యార్థులను ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు సహకరిస్తున్న విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## గ్రామసభల ద్వారా ఏర్పేడు మండలం అభివృద్ధి

- తెలుగుదేశం నేత రెడ్డి వారి గురవారెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ఎంపిక చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. డిప్యూటీ ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో గ్రామసభలను రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఏర్పేడు మండలం బండారుపల్లి. అంజిమేడు. ఏర్పేడు. చిందేపల్లి. మన్నసముద్రం గ్రామ పంచాయతీల్లో రాష్ట్ర అధికార ప్రతినిధి క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వారి గురువారెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 80 రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజలకు ఉపయోగపడే పనులను చేయాలని లక్ష్య%శీ%తో ఈ సమావేశాలని గ్రామాల్లో ఏర్పాటు చేయడం కొరకు మీ ద్వారానే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల సమక్షంలో అధికారులకు నాయకులకు తెలియ పరచాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారని అటువంటి పరిపాలన కొనసాగిస్తున్నారని ప్రజలకు తెలియజేయడం జరిగింది. జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకాన్ని వాడుకొని గ్రామాలను అభివృద్ధి చేసి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా ముందుకు పోవాలని చంద్రబాబు నాయుడు ప్రజలకు తెలియపరచమన్నారని అన్నారు ఈరోజు అభివృద్ధి నినాదంగా సంక్షేమ ఎజెండాగా సంపద సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకుని ఒక సీనియర్ రాజకీయ నేతైన వివాదాలకు ఆస్కారం లేకుండా కక్షలు కష్టాలు లేకుండా ఒక పారదర్శకమైనటువంటి ప్రజలకు ఉపయోగపడేటటువంటి కార్యక్రమాలను చేస్తూ కొనసాగుతున్న చంద్రబాబు నాయుడుని ఆశీర్వదించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని ప్రజలందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి తో పాటు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కేకే రమణ ఆయా గ్రామ స్థానిక నాయకులు తులసి కుమార్ గోపాల్ రెడ్డి మన్నసముద్రం టిడిపి ఇన్చార్జ్ సదాశంకర్ నాయుడు పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి నరసింహులు నాయుడు బాలాజీ నిరంజన్ గోల్డ్ మాన్ నాయుడు జనసేన నేత చంద్రబాబు మురళి నారాయణ శెట్టి మోహన్ వెంకటేష్ సుబ్రహ్మణ్యం తులసి తదితరులతోపాటు సర్పంచులు మోహన్ రెడ్డి అంజిమేడు శివయ్య ఏర్పేడు పెంచలయ్య చిందేపల్లి వనజ మన్నసముద్రం ఎంపీడీవో గిడ్డయ్య సచివాలయం ప్రత్యేక అధికారులు వెటర్నరీ డాక్టర్ శిల్పారెడ్డి ఎం ఇ ఓ హేమలత తదితర సచివాలయ అధికారులు వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి తోడ్పడేలా ప్రజలు భాగ్యస్వామ్యం కావాలి

**పెనుమూరు, మేజర్ న్యూస్:** రెండో తరం సంస్కరణలతో పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహిస్తున్నాం. గ్రామాభివృద్ధికి తోడ్పడేలా ప్రజలు పాల్గొనాలి. మండల అభివృద్ధి అధికారి నీలకంఠేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెనుమూరు సచివాలయ కార్యాలయం ఆవరణలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం నిర్దేశించిన నాలుగు అంశాలపై ప్రజలతో చర్చించి తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. మొదటి అంశంలో ఇళ్లకు విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్డి సదుపాయం, వంటగ్యాస్ కనెక్షన్లు ఇవ్వడంపై చర్చించడం. రెండో అంశం కింద మురుగు కాలువలు, మురుగునీటి వ్యవస్థ నిర్వహణ, వీధి దీపాలు, సిమెంట్ రహదారులు, ఘనవ్యర్థాల నిర్వహణపై అలాగే మూడో అంశంగా గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణంతోపాటు గ్రామాల నుంచి మండల కేంద్రాలకు లింక్‌రోడ్లపై చర్చలు జరుపుతారు. నాలుగో అంశంగా ఇంకుడుగుంతలు, పంటకుంటల నిర్మాణం, ఉద్యానవన, పట్టు పరిశ్రమ అభివృద్ధికి సదుపాయాల కల్పన, పశువుల పెంపకంపై అధికారులు ప్రజలతో చర్చించడం జరిగినది తెలిపారు. అలాగే గ్రామాల అభివృద్ధిలో కీలకంగా మారిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలుకు కూటమి ప్రభుత్వం సరికొత్త ఒరవడిని తీసుకురానుంది. సెప్టెంబర్ – మార్చి మధ్య ఏడు నెలల కాలంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ప్రణాళికలు తయారు చేయనున్నారు. గ్రామసభల ద్వారా ప్రజలందరికీ ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పించి ఇందులో నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉపాధి హామీ పనులకు గ్రామసభల ద్వారా ఆమోదం పొందేందుకు ఒకేసారి వీటిని నిర్వహిస్తోంది. ఇప్పటికే ఆర్థికసంఘం నిధులు రూ.2 వేల కోట్లు స్థానిక సంస్థల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం ఉపాధి పనులు క్రమపద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించింది. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద పనిదినాలు కల్పించనున్నారు. మండలం లోని ప్రజలు ఉపాధి హామీ పనులతో మరింత అభివృద్ధితో ఆర్థికంగా ప్రతి అభివృద్ధి పథకంలో ప్రజలు భాగ్య సభ కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రభు కిరణ్, మాజీ జెడ్పిటిసి రుద్రప్ప నాయుడు, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి నాయుడు, మాజీ ఎంపీటీసీ రాధమ్మ, అరుణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** చంద్రయాన్–3 విజయానికి గుర్తుగా ఆగస్టు 23వ తేదీని భారతదేశం నేషనల్ స్పేస్ డే జాతీయ అంతరిక్ష దినోత్సవంగా నిర్వహించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణం ఎస్ఎస్‌బి ప్రభుత్వ హైస్కూల్ నందు జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి పెంచేందుకుగాను వివిధ అంశాలపై నెల రోజులుగా వివిధ కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణల ప్రదర్శనలు చేపట్టారు. ఈ ప్రదర్శనను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి. ఉపాధ్యాయ బృందం వీక్షించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి మాట్లాడుతూ చంద్రయాన్–3 మిషన్ విజయవంతమైన సందర్భంగా ప్రతిఏడాది ఆగస్టు 23న



జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకోవాలని ప్రధాని నరేంద్రమోడీ సూచించారని గుర్తు చేశారు. విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలపై క్విజ్ పోటీలు, స్పేస్–సైన్స్ పై పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించామని నేడు జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు అనేక అంశాలపై ప్రదర్శనలు చేపట్టారని, విద్యార్థుల్లోని ప్రతిభను కనబరిచే విధంగా నేడు జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహించమన్నారు. ఈ రోజు అంతరిక్ష పరిశోధనలో దేశం సాధించిన విజయాలను జరుపుకుంటుంది. ముఖ్యంగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో యొక్క సహకారాన్ని హైలైట్ చేస్తుంది. ఈ రోజు అంతరిక్ష సాంకేతికతలో భారతదేశాన్ని కొత్త శిఖరాలకు నడిపించిన శాస్త్రవేత్తలు ఇంజనీర్లను గౌరవించడమే కాకుండా యువ మనస్సులకు ప్రేరణగా కూడా ఉపయోగ పడుతుందన్నారు.

## నేడు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాలప్రకారం శాంతీపురం మండలం లో ఉచిత కంటి స్క్రీనింగ్, శస్త్ర చికిత్సపరీక్షల మెగా కంటి ఉచిత వైద్య శిబిరాన్ని నేడు 24న చిత్తూర్ జిల్లా కలెక్టరు, కడా ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి వారి ఆద్వర్యంలో శాంతిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం లో శనివారం 24న ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం వరకు చిత్తూరు అపోలో హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడును.ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఉచిత రవాణా,భోజన సదుపాయాలు ఏర్పాటు చేయదమైనదని శాంతిపురం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఎస్ వంశీకృష్ణ, డాక్టర్ బి ప్రసాద్ తెలిపారు.

## ప్రతి పంచాయతీలో గ్రామసభలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని 19గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు.గ్రామసభలో ముఖ్యంగా నాలుగు అంశాలపై చర్చించారు.ముఖ్యంగా మొదటి అంశం మరుగుదొడ్లు, విద్యుత్, కొళాయి, వంటగ్యాస్ కనెక్షన్లు,రెండవ అంశం మురుగు నీరు, ఘనపదార్థాల వ్యర్థాల నిర్వహణ,వీధి దీపాలు, సిమెంటు రహదారులు, మూడవ అంశం గ్రామాలలో రోడ్ల నిర్మాణం, మండలం కేంద్రాలకు లింకు రోడ్లు, నాల్గవ అంశం ఇంకుడు గుంతలు, పంటకుంటలు నిర్మాణం, ఉద్యాన వన పంటలు, పట్టుపరిశ్రమ అభివృద్ధి, పశువుల పెంపక షెడ్లు నిర్మాణంపై గ్రామ సభలో చర్చించడం జరిగింది.



## గ్రామ సభలతోనే సమస్యలు పరిష్కారం

**యాదమరి, మేజర్‌న్యూస్:**గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం ద్వారానే స్థానిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తాసిల్దార్ పార్థసారథి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయా వరణంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో పాల్గొన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామపంచాయతీలు పటిష్టంగా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు గ్రామసభలు ఏర్పాటు చేశారని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో చేపట్టే పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందన్నారు. మండల పరిధిలోని 26గ్రామ పంచాయతీలలో ఉదయం నుండి మధ్యాహ్నం జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంనకు లేబర్ బడ్జెట్ ప్రణాళికలు తయారుచేయుట కొరకు గ్రామ సభలు నిర్వహించడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.




## విద్యార్థులుకు నగదు బహుమతి

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు బాలుర గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు2023-24 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వరుసగాపి. రుగ్మాష (533), కే. దినేష్(486), ఎన్. మోహన్(484)లు మొదటి మూడు స్థానాలు సాధించారు. దీంతో ఎంఈఓలు తిరుమల రాజు, సుబ్రహ్మణ్యంలు నగదు, షీల్డ్ లు, మెడల్స్ అందించి అభినందించ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శేషగిరి, ఎస్ఎంసి వైస్ చైర్మన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## కర్ణాటక మద్యం స్వాధీనం... ఒకరు అరెస్టు

**గంగవరం మేజర్‌న్యూస్:** గాజుల వ్యాపారం ముసుగులో కర్ణాటక మద్యం వ్యాపారం చేస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు గంగవరం అర్బన్ సీఐ ప్రసాద్ తెలిపారు. సీఐ కథనం మేరకు వివరాలు ఇలా.. మండలంలోని కీలపట్ల పంచాయతీ నల్లసాని పల్లె గ్రామానికి చెందిన లేట్ నారాయణప్ప కుమారుడు జి. బాబు (43),అనే వ్యక్తి తన ద్విచక్రవాహనంలో చుట్టు పక్కల గ్రామాలలో గాజులు వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవాడని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బాబు తన గాజుల వ్యాపారం చేస్తూ అదే ముసుగులో కర్ణాటక మద్యాన్ని విక్రస్తున్నట్లు సమాచారం రావడంతో అందిన సమాచారం మేరకు గంగవరం పంచాయతీ ఉయ్యాలామిట్ట గ్రామంలో గాజుల వ్యాపారం చేస్తున్న అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా గాజుల బ్యాగులో సుమారు రూ.30వేలు విలువగల 432 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనాన్ని చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.ఈ దాడిలో ఆయనతో పాటు ఏఎస్ఐ రుక్మాగదనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



## పంచాయతీలను సుందరంగా తీర్చిదిద్దుదాం

### ఎమ్మెల్యే పులివర్తి నాని

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పంచాయతీలను సుందరంగా తీర్చి దిద్దడానికి ఎన్ఆర్జిఎస్ ప్రత్యేక గ్రామసభలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు, శుక్రవారం రామచంద్రపురం మండలం కమ్మ కండ్రిగ గ్రామంలో కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీని స్వర్ణ పంచాయితీగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతి ఇంటిలో కరెంట్, నీటి కుళాయిలు, గ్యాస్ సిలిండర్లు అందించటమే కాకుండా డ్రైనేజ్ వ్యవస్థను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, ప్రతి గ్రామానికి స్మశానవాటికలు ,ప్రహరీ గోడలను నిర్మించడానికి కృషి చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎం జి ఎన్ ఆర్ ఇ జీఎస్ నిధులను గ్రామాల అభివృద్ధికి ఉపయోగించుకునేందుకు ప్రజలే ప్రణాళికకు సిద్ధం చేసుకోవాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్రాలలోని ఎన్ డి ఏ ప్రభుత్వాలు అభివృద్ధి సంక్షేమ దిశగా పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో రామచంద్రపురం మండలాన్ని ఆదర్శవంతమైన మండలం గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు. మండలంలోని పనిచేస్తున్న ప్రజా సేవకులైన అధికారులు ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం చూపకుండా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల అభివృద్ధిలో గ్రామ ప్రజలే ప్రముఖ పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామాల నుంచి పలు సమస్యల పై విన్నతులను ఎమ్మెల్యే పులివర్తి నాని స్వీకరించి, సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ వెంకటరమణ, రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు, మాజీ ఎంపీపీ కేశవులు నాయుడు, కమ్మ కండ్రిగ సర్పంచ్ కావ్య, కమ్మ కండ్రిగ ఉప సర్పంచ్ కాకర్ల వేణు నాయుడు, లంబోదర్ నాయుడు, అర్జున్ నాయుడు, ఢిల్లీ నాథ్ రెడ్డి, రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, జీవరత్నం యాదవ్, సునీల్ యాదవ్, అప్పటి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ప్రభావతి దేవి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులకు కారణమైన దోమల నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతి దేవి తెలిపారు. శుక్రవారం చిత్తూరు నగరపరిధిలోని స్థానిక సత్యన్నారాయణపురం అర్బన్ హెల్త్ సెంటర్, వెంగళరావు కాలనీ సచివాలయం, కుమార నగరం తదితర ప్రాంతాలలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతి దేవి పరిశీలించారు. స్థానిక ప్రజలు ఆమె కొన్ని సూచనలు చేశారు. ప్రజలకు ఇంటి లోపల, ఇంటి ఆవరణలో ఉండే నీటి తొట్లను, డ్రమ్ములను, కూలర్లు, రెఫ్రిజిరేటర్స్, పూలకుండీలు, పనికి పాత టైర్లు, టెంకాయ చిప్పలు, పగిలిన కుండ పెంకులు మొదలగు వాటిలో వారానికి ఒకసారి ప్రతి శుక్రవారం శుభ్రపరచి ఆరబెట్టి నీళ్ళు నింపుకుని దోమలు నీటిపై నేరుగా వాలకుండా చూసుకోవాలని మూతలు లేదా పలుచటి గుడ్డ చుట్టాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాలని, సాయంత్రం వేళల్లో కిటికీలు, తలుపులు వేసుకోవాలని, వేపాకు పొగ వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి రామచంద్రారెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్స్ రామకృష్ణ, ఫీరూసాహెబ్, ఏఎన్ఎం శాంతి, సిఓ బాలసుందరం ఆషా కార్యకర్త రాజేశ్వరి ఫాల్గొన్నారు.



## గురుస్వామికి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ నివాళి

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బి.గురుస్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నివాళులర్పించారు. ఆయనతోపాటు పుత్తూరుపట్టణ టీడీపీ అధ్యక్షుడు జి.జీవరత్నం నాయుడు, పుత్తూరు మున్సిపల్ మాజీ ఛైర్మన్ బి.ఆర్. యుగంధర్, టీడీపీ నాయకులు కరుణా యాదవ్, గాలి గోపీనాథ్, రాజేష్, సుధా యాదవ్, శేఖర్, నాని, ప్రసాద్ పాల్గొన్నారు.



## గ్రామాలలో సుస్థిర అభివృద్ధికే గ్రామ సభలు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** గ్రామాలలో సుస్థిర అభివృద్ధికే గ్రామ సభలు అని నగరి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మెరుపుల మహేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కే బీ ఆర్ పురం గ్రామసభలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వున్న గ్రామాలలో పండుగ వాతావరణంలో గ్రామ సభలు జరుగుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పంచాయితీ రాజ్ వ్యవస్థకు జీవసత్వాలు నింపేందుకు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కూడా కోనసీమలోని అనకాపల్లి వద్ద వున్న వాస పల్లి ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కడప జిల్లాలోని రైల్వే కోడూరు వద్ద వున్న మైసూరాపల్లి,పవన్ కళ్యాణ్, శాసన సభ్యులు గాలి భానుప్రకాష్ గోపాల కృష్ణాపురం గ్రామసభలో కూటమి ప్రభుత్వం గ్రామసభలో పాల్గొంటూ వున్నారని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఒక్కరోజే 13326 పంచాయతీల్లో,4500కోట్ల రూపాయల నిధులతో గ్రామసభలు నిర్వహిస్తుందని,గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి కి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామ సభల ద్వారా నరేగా నిధుల ద్వారా చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ ప్రజలు చర్చించి గ్రామాభివృద్ధికి గ్రామ ప్రజలు బాధ్యత తీసుకోవాలని,మన గ్రామాన్ని మనమే పరిపాలించుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే గ్రామాస్థాయిలో వున్న వనరులు గుర్తించి తద్వారా గ్రామాభివృద్ధికి గ్రామస్థులు భాగస్వాములు కావాలని, వచ్చే ఏడాది జరిగే గ్రామసభలో కాల్వలు గురించి, వీధి దీపాలు గురించి కాకుండా మన గ్రామానికి ఒక పరిశ్రమ కావాలని,ఆసుపత్రికావాలనీ, పెద్ద పాఠశాల వంటివి, ఇతర అభివృద్ధి గురించి మాత్రమే అడగాలన్నారు. అయితే కేంద్రం గ్రామాభివృద్ధికి 80 రూపాయలు ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం 15 రూపాయలు ఇస్తోందని, మిగిలిన 5 రూపాయలు మనమే వెచ్చించి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాభివృద్ధి కోసం, వంద రోజుల పనిదినాలు కల్పిస్తోందని తెలిపారు. ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలనికోరారు.అయితే ఉపాధి నిధులను గత ప్రభుత్వం గ్రామాభివృద్ధిని విస్మరించిందాన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మోహన్ రాజ్ ,వెంకటరమణ సర్పంచ్,ఎంపిటీసీ సభ్యురాలు, జనసేన జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి కటికం నాగార్జున, నాయకులు హరి ప్రదీప్,మహేష్ జన సైనికులు, ఏఈ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన అభివృద్ధికై గ్రామసభలు



**శాంతిపురం, మేజర్ న్యూస్:** ప్రతిపల్లె ప్రతి గ్రామం అభివృద్ధితో పచ్చగా కళకళలాడేలా ఉండేందుకు ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణదల పవన్ కళ్యాణ్ గ్రామసభలకు శ్రీకారం చుట్టారని టిడిపి నాయకులు అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల గుర్తింపు, ప్రణాళిక ప్రక్రియపై గ్రామసభ కార్యక్రమాన్ని శుక్రవారం శాంతిపురం మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను అధికారులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలువురు నాయకులు పాల్గొన్నారు. రాళ్ళబూదుగూరులో నిర్వహించిన గ్రామ సభలో క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ఎస్ మని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కలుగుతుందని, ఇప్పటికే గ్రామంలో పలు పనులను కేటాయించమన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి కలుగుతుందని, ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదుగుతారన్నారు. ఇందులో భాగంగా గ్రామపంచాయతీకి కూడా నిధులు వస్తాయని, గ్రామానికి అవసరమైన పనులను చేసుకోవడానికి ఈ సాయపడుతుందని తెలిపారు. గ్రామానికి సంబంధించిన స్మశాన వాటిక కు సిమెంటు రోడ్డు కొరకు అందరు నాయకులతో కలిసి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ వారికి విషయం తెలిపి నిధులను విడుదల కు కోరుతామని తెలిపారు. పశువుల పెంపకానికి షెడ్లను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. షెడ్ల ఏర్పాటుకు త్వరలో శ్రీకారం చుడతామన్నారు. పాడి ఆవులు పెంచుకుంటున్న రైతులకు షెడ్లు ఏర్పాటుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవకతవకలు జరగడానికి వీలులేదని అలాంటివే ఏదైనా జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు టిడిపి ముఖ్య నేతలు విశ్వనాథ నాయుడు జనార్దన్ రెడ్డి నాగరాజు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జ్ఞానం,సృజనాత్మకతకు పరిమితులు లేవు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మానవ జ్ఞానం మరియు సృజనాత్మకతకు పరిమితులు లేవని డీ.ఎం.పురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు పేర్కొన్నారు. శుక్రవారం భారత మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. చంద్రునిపై నీటి అణువులను కనుగొనడంలో భారతదేశం యొక్క చంద్రయాన్-1 కీలక పాత్ర పోషించిందని, "చంద్రయాన్-3 అనేది చంద్రుని ఉపరితలంపై సురక్షితమైన ల్యాండింగ్ మరియు రోవింగ్‌లో ఎండ్-టు-ఎండ్ సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి చంద్రయాన్-2కి అనుసరించే మిషన్ అని ఫిజిక్స్ ఉపాధ్యాయులు డిల్లి బాబు విద్యార్థులకు వివరించారు. అంతరిక్ష పరిశోధనలో శాస్త్ర సాంకేతిక పాత్ర, భారత విజయాలను తెలియజేశారు. పాఠశాల ఆవరణలోఉన్న రాకెట్ దగ్గర నిలుచుని ఇస్రో మరెన్నో విజయాలు సాధించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు విజయ చిహ్నాన్ని సూచించారు. చంద్రయాన్ లక్ష్యాలు సాఫ్ట్ ల్యాండింగ్, రోవర్ అన్వేషణ, శాస్త్రీయ అన్వేషణ అని అలాగే చంద్రయాన్-3 మూడు ప్రాథమిక భాగాలను కలిగి ఉంటుంది. చంద్రయాన్ -3 ముఖ్యంగా ల్యాండర్, రోవం, ప్రొపల్షన్ మాడ్యూల్ వంటి 3 ప్రాథమిక భాగాలు కలిగి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, సుమతీ, సుబ్రమణ్యం రెడ్డి , చిన్నయ్య చెట్టి, వెంకటరమణయ్య,డిల్లి బాబు, తిరుమల రాజు, రంజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డులో ఆక్రమణల తొలగింపు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** పట్టణం లోగుండా వెళ్తున్నటువంటి పుంగనూరు-పులిచెర్ల రహదారి విస్తరణకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు జరిగాయని,సర్వే నెంబర్ 210 లో ఆక్రమణలు తొలగించాలని చౌడేపల్లి కి చెందిన చెన్నరాజయ్య శెట్టి ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తలో పిర్యాదు చేయగా విచారణ చేపట్టిన లోకాయుక్త తక్షణం ఆక్రమణలు తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.సదరు ఆక్రమణ దారులకు ఇటు రెవిన్యూ అధికారులు,అటు రోడ్లు భవనాల శాఖ అధికారులు ఒక వారం లోపల ఆక్రమణలను స్వచ్ఛందముగా తొలగించుకోవాలని చెప్పారు.ఐతే వారికిచ్చిన గడువు దాటినది.కావున శుక్రవారం మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అండ్ తాహశీల్దార్ సమక్షం లో ఆక్రమణలు తొలగించారు.ఈ కార్యక్రమం రెవిన్యూ,రోడ్లు భవనముల శాఖ సంయుక్త ఆధ్వర్యం లో మార్కింగ్ వేసి ఆక్రమణలను తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆర్.అండ్ బి అధికారులు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్ నాయక్, మండల సర్వేయర్ గుణశేఖర్,సర్వేయర్లు పద్మజ,చంద్రశేఖర్,నీలిమ,శారద,మధుసూధన్ రెడ్డి, మోహన్, మురళీ, గ్రామరెవిన్యూ అధికారులు మల్లికార్జున రెడ్డి,అశోక్ రెడ్డి, గుర్రప్ప, పురుషోత్తం, దేవ కుమార్, రాజన్న, జ్యోత్స్న, గ్రామ రెవిన్యూ సహాయకులు భాస్కర్, రెడ్డి రత్న, సుమంత్, సావిత్రి, మల్లికార్జున , రాజన్న,రెడ్డెప్ప, అంజి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

కార్వేటినగరం, మేజర్‌న్యూస్: కార్వేటినగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు వడమాలపేట తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న పనిచేస్తున్న, కుప్పయ్య 61వ పుట్టినరోజు సందర్భంగా రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానం పండ్లు స్వీట్ ఏర్పాటు చేయండి జరిగినది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు భార్య భారతి, కుమారుడు పృద్విశ్వర్ కుమార్తెలు దేవి ప్రియ, కోమల, రిత్విక, హారిక, వర్షిత, దివ్య, అల్లుళ్ళు గోపికృష్ణ, వెంకటేశు, రాజశేఖర్, పాల్గొన్నారు.

# హస్త కళలను ప్రోత్సహించాలి : డిఆర్డిఏ పిడి తులసి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** హస్తకళలను ప్రోత్సహించాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి తెలిపారు. శుక్రవారం చిత్తూరు లోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుకన్య అధ్యక్షతన జిల్లా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాలు స్థానికంగా ఉన్న వనరులను దృష్టిలో ఉంచుకొని హస్తకళల నైపుణ్యం ఉన్నవారు వివిధ రకాల వస్తువులు తయారు చేసే విధంగా చర్యలు చేపట్టారన్నారు. ప్రస్తుతం ఈ తరహా వస్తువులకు మంచి ఆదరణ ఉందన్నారు. టెంకాయ పీచుతో బొమ్మలు మ్యాట్లు వివిధ రకాల వస్తువులతో తయారు చేసే బుట్టలో బొమ్మలు, ఫ్లవర్ వాజులు తదితర వస్తువులు తయారు చేయవచ్చని, ఈ దిశగా సంఘంలోని సభ్యులు తమ పరిధిలో ఉన్న వనరులను సద్వినియోగం తీసుకొని ఈ తరహా వస్తువులు తయారుచేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. దీన్ని ప్రతి ఒక్క సభ్యురాలు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఉన్నతి ద్వారా 24 మందికి నిధులు మంజూరు అయ్యాయని అర్హత ఉన్న సభ్యురాలు దీన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక పురోభివృద్ధి సాధించాలన్నారు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన లక్ పతిధి పథకాన్ని కూడా సంఘాలు ఉపయోగించుకుని ఆర్థిక అభివృద్ధి సాధించి అవకాశం ఉందన్నారు. పీఎం ఎఫ్ఎం ఈ, పీఎంఈజీపి రుణాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని, ఈ పథకాలు అన్ని వర్గాల వారికి అందించడం జరుగుతున్నారు. ఈ సమావేశంలో ఏపీఎంలు మధుసూదన్, అరుణ కుమారి, జిల్లా పతాధికారులు ప్రమీల ఉష, పలువురు స్వయం సహాయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాహుకాల అభిషేకంలో పాల్గొన్న భక్తులు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం లోక సుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు. అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షం నందు రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు. పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు శుక్రవారం ఉచిత అన్న ప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఈవో ఏకాంబరం, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్ క్యాస్ట్ ఫ్యాక్టరీ వద్ద కార్మికులకు కరపత్రాలు పంపిణీ

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పరిశ్రమ ల్లో ప్రమాదాలు నిలుపుదల చేయండి కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక చేసిన జిల్లా సి.ఐ.టి.యు అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం. గూడూరు లో శుక్రవారం టవర్ క్లాక్ సెంటర్ లో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పి లుపు మేరకు సి.ఐ.టి.యుప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల్లో ప్రమాదాలు శాతం పెరుగుతూ కార్మికులు భారీ ఎత్తున మరణిస్తూ క్షతగాత్రులు అవుతున్నారని, దీనిని వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ కూటమి ప్రభుత్వాని హెచ్చరించారు.మన రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల కాలంలో తీవ్రమైన ప్రమాదాలు 24 పలు పరిశ్రమల్లో జరిగాయని, ప్రత్యేకించి ఫార్మా ఇండస్ట్రీలో లోనే జరుగుతున్నాయని, ఈ ప్రమాదాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటివరకు 114 మంది ప్రమాదాలకు గురువై చనిపోవడం జరిగిందని. ఈ ప్రమాదాల్లో కార్మికులు శరీర భాగాలు ముక్కలుగా, ముక్కలుగా, మాంసం ముద్దలై




ఘోరంగా చనిపోతున్నారని, ఈ ప్రమాదాలు కారణంగా అనేక మంది కళ్ళు, కాళ్ళు, చేతులు, పోగొట్టుకొని క్షతగాత్రులు అవుతున్నారని, గతంలో అచ్యుతాపురం ఫ్యాక్టరీలో విషవాయువులు, కమ్మి వేయడంతో 539 మంది మహిళలు అస్వస్థతకు గురవడం జరిగిందని, అదేవిధంగా విశాఖపట్నం లోని ఆర్.ఆర్. వెంకటాపురంలోని ఎల్.జి. పాలెమర్స్ లో స్టైరిన్ గ్యాస్ లీక్ అయి పరిసర గ్రామాల్లో ప్రజలు వందలాది మంది తీవ్ర అస్వస్థతకు ఏర్పడడం జరిగిందని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఇజెడ్ కంపెనీలు ప్రజల డబ్బుతో రాయితీలు పొందుతూ, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో యాజమాన్యాల ఇష్టారాజ్యంగా కంపెనీలు నడుపుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇస్తున్నాయని, కానీ ఇందులో పనిచేస్తున్న కార్మికులకు కనీస భద్రత కనిపించడం లేదని, సేఫ్టీ ఆడిట్ నిర్వహించి వాటి ఆధారంగా ప్రమాణాలు పాటించని కంపెనీల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రమాదాలపై ఉన్నత స్థాయి అధికారులు చే విచారణ చేసి మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, గాయాలు పాలైన కార్మికులకు మెరుగైన వైద్యంతో అందించడంతోపాటు వారు కోలుకునే వరకు వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం గూడూరు "నెల్ క్యాస్ట్" పరిశ్రమ లో పనిచేస్తున్న కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా కమిటీ సభ్యులు పి.శ్రీనివాసులు బి.వి.రమణయ్య, ఎస్.సురేష్ పామంజి మణి, అడపాల ప్రసాద్, భవన నిర్మాణ వ్యవస్థాపకులు పుట్టా శంకరయ్య, గుర్రం రమణయ్య, ఆర్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పై గ్రామ సభలు

**వాకాడు మేజర్ న్యూస్ :** వాకాడు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆయా గ్రామపంచాయతీల కేంద్రాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఉపాధి పనులు మంజూరు కొరకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ గ్రామ సభల్లో వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల్లోని పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడి పాఠశాలలు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, సచివాలయాల సిబ్బంది, వెలుగు సిబ్బంది వార్డు సభ్యులు, జనసేన, బిజెపి తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అత్యాచార ఘటన నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**శాంతిపురం మేజర్ న్యూస్ :** కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ శాంతిపురం మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడి కార్యకర్తలు, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మండల సచివాలయం నుండి మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ వరకు కొవ్వొత్తులు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సర్కిల్లో మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. అత్యాచారం చేసినటువంటి మగ మృగాన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చట్టం విధించే ఆ శిక్ష ఇలాంటి దారుణాలకు పాల్పడడానికి ప్రయత్నం చేసే వారికి ఇది ఒక గుణపాఠం లేదా ఒక హెచ్చరికగా ఉండాలన్నారు.